




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

శనివారం 10, మే, 2025





- గులాబీ జెండానే పేదలకు అండ
- మాయ మాటలతో మోసగించిండ్రు
- దొంగను దొంగ లాగానే చూస్తారు
- రేవంత్ రెడ్డివి దివాలా కోరు మాటలు
- పాలేరులో ఉప ఎన్నిక జరిగితే బీఆర్ఎస్ తో గెలుపు
- బహిరంగ సభలో కేటీఆర్

# మార్పు బాగుందా?



తల్లాడ సూర్య మేజర్ న్యూస్ :- కాంగ్రెస్ పార్టీ మాయమాటలకు రాష్ట్ర ప్రజలు మోసపోయారని, మార్పు మార్పు అంటే ప్రజలు కోరుకున్న ఫలితం ఐదేళ్లు అనుభవించాల్సిందేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు.శుక్రవారం ఖమ్మం జిల్లా తల్లాడ మండల పరిధిలోని మిట్టపల్లిలో గ్రామంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ రాయల వెంకట శేషగిరి కాంస్య విగ్రహావిష్కరణకు కేటీఆర్ హాజరై విగ్రహావిష్కరణ చేశారు.అనంతరం అదే ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ దేశ సరిహద్దు ప్రాంతంలో ఏర్పడిన యుద్ధ వాతావరణ సమయంలో సభలు వద్దనుకున్న రైతుల పక్షపాతి, రాజకీయ చతురత కలిగిన నాయకుడైన రాయల శేషగిరి విగ్రహావిష్కరణే మనమిచ్చే ఘనమైన నివాళి అని భావించి హాజరవడం జరిగిందని ఆయన తెలిపారు.

2వ పేజీలో...



75 కేజీల గంజాయితో పాటు కారు స్వాధీనం..

# రూ. 41 లక్షల గంజాయి పట్టివేత

భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)- గంజాయి డ్రగ్స్ నియంత్రణలో భాగంగా ఎక్సైజ్ ఎన్ఫోర్స్ మెంట్ తెలంగాణ రాష్ట్రంలో స్పెషల్ డ్రైవ్ చేపట్టింది. దీనిలో భాగంగా శుక్రవారం భద్రాచలం ప్రాంతంలోని గోదావరి ఇసుక ర్యాంప్ సమీపంలో అనుమానంగా వెలుతున్నటువంటి కారును తనిఖీలు నిర్వహించగా అందులో 75 కేజీల గంజాయి పట్టుబడినట్లు ఎన్ఫోర్స్ మెంట్ సీఐ రమేష్ తెలిపారు. ఎక్సైజ్ సీఐ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం... ఒరిస్సా నుంచి రాజస్థాన్‌కు అక్రమంగా తరలిపోతున్న ఈ గంజాయిని ఎన్ఫోర్స్ మెంట్ టీం దాడి చేసి పట్టుకున్నారు.

2లో

కెనాల్‌లో నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా శుభ్రం చేయాలి..

సీతారామ కాలువల ద్వారా ఉమ్మడి జిల్లాను సస్యశ్యామలం చేయాలి...

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.

వివరాలు 2 లో..



# పిల్లర్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి..

ములకలపల్లి, సూర్య (మేజర్‌న్యూస్)- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలంలోని సీతారామయ్య ఎత్తిపోతల పథకం అక్విడెక్ట్ (సూపర్ ప్యాసేజ్) కూలిన పిల్లర్ నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు. పూసుగూడెం నుంచి కమలాపురం పంప్ హౌస్ కు వెళ్లే కాలువ మార్గంలో మాదాపురం దాటిన తర్వాత 48.3 కి. మీ. వద్ద సమీప గుట్టపై నుంచి వచ్చే

2లో

# విజయ ఇంజనీరింగ్ కాలేజీలో విజయాలే : పారుపల్లి

ఘనంగా విజయ వార్షికోత్సవం

2లో





కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్) : కళాశాల నెలకొల్పిన నాటి నుండి నేటివరకు రాష్ట్ర ,జాతీయ స్థాయిలో నిర్వహించే పోటీపరిక్షలలో విజయ్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ప్లెస్మెంట్స్ సాధించారని ఆకళాశాల చైర్మన్ పారుపల్లి ఉషాకిరణ్ తెలిపారు. కళాశాల వార్షికోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ముందుగా చైర్మన్ ఉషాకిరణ్,వైస్ చైర్మన్ పారుపల్లి విజయలక్ష్మి చేతులమీదుగా జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాకతీయ యూనివర్సిటీ రిటైడ్ ప్రొపెసర్ గంటా రమేష్,లీడర్స్ ఆఫ్ ఇండియా ఆర్గనైజేషన్ సి ఈ ఓ ఎర్ర మోహనీష్,కవిత పాల్గొన్నారు.




# జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- త్వరలో అక్రెడిటేషన్లు, ప్రొఫెషనల్ కమిటీల ఏర్పాటు
- టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందానికి మంత్రి పొంగులేటి హామీ

7లో

# తీవ్రవాదం... ఒక వితండవాదం..

- 38 మంది మావోయిస్టు సభ్యులు లొంగుబాటు
- వివరాలు వెల్లడించిన ఎస్ పి రోహిత్ రాజ్



2లో

# మార్పు బాగుందా?

మొదటి పేజీ తరువాయి



అనంతరం అధికార కాంగ్రెస్ పై విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పార్టీ మాయ మాటలు విని రాష్ట్ర ప్రజలంతా మోసపోయారని,ఇప్పుడిప్పుడే ప్రజలు అర్థం చేసుకుంటున్నారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన 6 గ్యారంటీలు అటుకెక్కాయని, జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్న ధాన్యం కొనుగోలు సరిగ్గా జరగటంలేదని,కెసిఆర్ కిట్ కనుమరుగైందని,రుణమాఫీ పూర్తి స్థాయిలో జరగలేదని, మహిళలకు 2500 ఊసే లేదని, బోనస్ పూర్తిస్థాయిలో రాలేదని,తులం బంగారం మాట ఎత్తటం లేదని ఆయన ఎద్దేవా చేశారు.మోసపూరిత హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు కోసం నిరంతరం పట్టుబడుతామని స్పష్టం చేశారు.

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై ఘాటు వాక్యలు

సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు.రేవంత్ రెడ్డి దివాళాకోరు ముఖ్యమంత్రి అని, తన చిన్నతనం నుంచి ఎందరో ముఖ్యమంత్రులు చూసుకుంటూ వచ్చానని ఇలా రాష్ట్ర పరువును తీసే విధంగా ఏ ముఖ్యమంత్రి మాట్లాడలేదని ఆయన అన్నారు.ఢిల్లీ వెళ్తే దొంగల్లా చూస్తున్నారన్న రేవంత్ ను.. దొంగను దొంగలా చూడకపోతే ఎలా చూస్తారని ఎద్దేవ చేశారు.ఢిల్లీ వెళ్తే కేంద్ర ప్రభుత్వ పెద్దలు అపాయింట్మెంట్ కూడా ఇవ్వటం లేదని,గుడిలో చెప్పులు ఎత్తుకుపోయేవారిలా చూస్తున్నారనడం ఆయన దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు.

### ముగ్గురు మంత్రులతో జిల్లాకేమి లాభం

కాంగ్రెస్ ప్రభుత్వంలో జిల్లా నుంచి ముగ్గురికి మంత్రి పదవులు వచ్చాయి తప్ప జిల్లాకి మాత్రం అల్లికి అల్లి సున్నా కి సున్నా తప్ప ప్రయోజనం లేదన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 10 లక్షల ఎకరాలకు నీరు అందించే విధంగా సీతారామ ప్రాజెక్టు నిర్మిస్తే ఈనాటి కాంగ్రెస్ ప్రభుత్వంలోని మంత్రులు సీతారామ నీళ్ల నెత్తిన చల్లుకున్నారే తప్ప చుక్క నీరివ్వలేదన్నారు.

### ముగ్గురు మంత్రులున్నా చేసింది శూన్యం..

ఉప ఎన్నిక జరిగితే బి ఆర్ ఎస్ దే విజయం పాలేరులో ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగినా భారీ మెజార్టీతో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కందాళ ఉపేందర్ రెడ్డి గెలువడం ఖాయమని అన్నారు.భద్రాచలంలో ఉపఎన్నికలు రావడం ఖాయమని,మధ్యంతర ఎన్నికలకు జిల్లాలోని బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు అందరూ కలిసికట్టుగా పనిచేసి ఆ స్థానాన్ని కైవసం చేసుకోవాలని సూచించారు.లింగాల కమల్ రాజ్ ను ఓడించేందుకు భట్టి విక్రమార్క ప్రజలకు తప్పుడు హామీలిచ్చారని,బాండ్ పేపర్లు రాసి దేవుని గుడిలో పెట్టి ఎన్నికల్లో గెలిచిన భట్టి ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి దిమ్మతిరిగే షాక్ ఇవ్వాలని,అందుకు బీఆర్ఎస్ శ్రేణులు సన్నద్ధంగా ఉండాలని సూచించారు.ఎప్పటికీ తెలంగాణ ప్రజలకు గులాబీ పార్టీనే అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

### రీ కాల్ వ్యవస్థ లాంటి సంస్కరణలు తేవాలి

ఆరు గ్యారంటీలు వంద రోజుల్లో అమలు చేస్తామని,420 హామీలతో రాష్ట్ర ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీని ఐదు సంవత్సరాల పాటు భరాయించాల్సిందేనని కేటీఆర్ అన్నారు.మోసపోతే గోస పడతావని కెసిఆర్ ప్రతి నియోజకవర్గంలో లక్ష మందితో మీటింగ్ ఏర్పాటు చేసి చెప్పిన మార్పు కావాలంటూ ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఎన్నుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసగిస్తుందని ఇప్పుడు మార్పు బాగుందా? అని ప్రజలను ప్రశ్నించారు.అపర మేధావి అంబేద్కర్ ఆనాడు రాసిన రాజ్యాంగంలో ఇటువంటి దివాలా కోరు మాటల మనిషి ఎన్నిక అవుతాడని ఊహించలేదని, ఒకసారి ఓటు వేస్తే ఐదు సంవత్సరాలు బరాయించాల్సిందేనని, ఇటువంటి ప్రభుత్వాన్ని చూసిన తర్వాత రీ కాల్ వ్యవస్థ లాంటి సంస్కరణలు తేవాల్సిన అవసరం ఉందని ఆయన సూచించాడు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు,ఎమ్మెల్సీ తాత మధుసూదన్,రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర,మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్,మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య,రేగా కాంతారావు,వనమా వెంకటేశ్వర్ రావు,మెచ్చా నాగేశ్వర్ రావు,తాటి వెంకటేశ్వర్లు,కొండబాల కోటేశ్వరరావు,కందాల ఉపేందర్ రెడ్డి, బానోతు హరిప్రియ,మదన్ లాల్,బాల్క సుమన్,జిల్లా పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# తీవ్రవాదం... ఒక వితండవాదం..

**కొత్తగూడెం క్రైమ్,సూర్య (మేజర్ న్యూస్) –** తీవ్రవాదం అనేది ఒక వితండవాదమని, అజ్ఞాతంలో ఉంటూ ఏమి సాధించలేరని జిల్లా ఎస్ పి రోహిత్ రాజ్ అన్నారు.శుక్రవారం ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు చేపట్టిన ఆపరేషన్ చేయూతలో భాగంగా 38మంది మావోయిస్టు సభ్యులు లొంగిపోయినట్లు వివరించారు. "ఆపరేషన్ చేయూత కార్యక్రమం ద్వారా లొంగిపోయిన మావోయిస్టు సభ్యులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ పోలీసు శాఖ కల్పిస్తున్న సౌకర్యాల గురించి తెలుసుకుని, నక్సలిజాన్ని విడిచిపెట్టి ఇక పై తాము కూడా కుటుంబ సభ్యులతో కలిసి నిర్మలమైన జీవితం గడపాలని నిర్ణయించుకొని వివిధ క్యాడర్లలో పనిచేస్తున్న30 మంది మావోయిస్టు సభ్యులు, 08 మంది మహిళా సభ్యులతో లొంగిపోయారని తెలిపారు. లొంగిపోయిన వారిలో ఇద్దరు మావోయిస్టు పార్టీ దళ సభ్యులు, 16మంది మిలీషియా, 7మంది విలేజ్ కమిటీ, 6 కేఏఎంఎస్,ముగ్గురు సిఎన్ఎం, నలుగురు జిఆర్ డి సభ్యులు ఉన్నారు. ప్రభుత్వం అందిస్తున్న తక్షణ సహాయం కింద



ఒకొక్కరికి రూ25 వేల చొప్పున మొత్తం రూ 9.50లక్షలు అందజేశారు. లొంగిపోయిన అనంతరం వారికి చెందాల్సిన ప్రతిఫలాలను కూడా తక్షణమే అందేలా తెలంగాణ ప్రభుత్వం తరపున పోలీస్ శాఖ కృషి చేస్తున్న విషయాన్ని గ్రహించి ఇక్కడ లొంగిపోవడం జరుగుతుందన్నారు. ఈ సంవత్సరం ఇప్పటివరకు నిషేధిత మావోయిస్టు పార్టీలో వివిధ క్యాడర్లలో పనిచేసిన 265 మంది మావోయిస్టు సభ్యులు వివిద హోదాలలో పని చేస్తూ కొత్తగూడెం పోలీసుల ఎదుట లొంగిపోవడం జరిగిందని ఎస్ పి తెలిపారు. లొంగిపోయిన వారికి ప్రభుత్వం తరపున సహాయ సహకారాలు అందిస్తున్నామని,కలం చెల్లిన సిద్ధాంతాలతో అజ్ఞాతంలో ఉండి మావోయిస్టులు ఏం సాధించలేరని తెలిపారు. అజ్ఞాతని విడి జనజీవన స్రవంతిలోకి స్వచ్చంధంగా రావాలని పిలుపునిచ్చారు. మావోయిస్టుల లొంగుబాటు ప్రక్రియలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు, సిఆర్పిఎఫ్ కి చెందిన 81 బెటాలియన్,141 బెటాలియన్, కృషి చేస్తూ ఆదివాసీల సంక్షేమం, అభివృద్ధి కోసం పని చేయడం వల్లనే పెద్ద సంఖ్యలో మావోయిస్టులు లొంగుబాటా పడుతున్నారన్నారు.ఈ విలేకర్ల సమావేశంలో భద్రాచలం ఏఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్ ,ఎస్ బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, రవి (ఆర్ఐ ఆపరేషన్) లు పాల్గొన్నారు.

# పత్రికా స్వేచ్ఛను కాపాడాలని తాసిల్దార్‌కు జర్నలిస్టుల వినతి పత్రం

**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)–** సాక్షి పత్రిక ఎడిటర్ ధనుంజయ రెడ్డి ఇంటిపై పోలీసులు దాడి చేయటం పత్రికా స్వేచ్ఛ పైన జరిగిన దాడేనని ప్రజాస్వామ్యంలో ఇ టువంటి దాడులు మంచిది కాదని నినాదాలు చేశారు. పత్రికల యాజమాన్యాలపై ఇలాంటి చర్యలు చేయటం సరైనది కాదన్నారు. అనంతరంనినాదాలు చేస్తూ



పాల్వంచ తాసిల్దార్ కు పాల్వంచ జర్నలిస్టులు, సాక్షి విలేకర్ల ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో విలేఖరి సంజీవ్ కుమార్ ,రజాక్. వెంకన్న నారాయణ, తోట శ్రీనివాసరావు బొలిశెట్టి సత్యనారాయణ, కృష్ణమూర్తి, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లర్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

మొదటి పేజీ తరువాయి



నీళ్లు కాలువలోకి బదులుగా బయటకు వెళ్లేలా అక్విడెక్ట్ మొత్తం నాలుగు పిల్లర్లతో నిర్మించగా ఒక పిల్లర్ గత నెలలో కూలింది, కూలిన స్థానంలో కొత్త పిల్లర్ నిర్మాణ పనులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, అశ్వరావుపేట శాసనసభ్యులు నారాయణ, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభం నాటికి పిల్లర్ నిర్మాణ పనులను పూర్తి చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. జూన్ 15 నాటికి కెనాల్ లో నీటి ప్రవాహానికి అడ్డు లేకుండా ఉన్న గడ్డి, చెట్లను, చెత్తను శుభ్రం చేయాలని, వర్షాకాలం గోదావరికి నీటి ప్రవాహం రాగానే సీతారామ ఎత్తిపోతల ద్వారా సాగర్ కెనాల్ కు నీటిని విడుదల చేయాలని, అప్పుడు నీటి ప్రవాహానికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కెనాల్ ను శుభ్రం చేయాలని అధికారులను ఆదేశించారు. వర్షాకాలం ప్రారంభం నాటికి సీతారామ కాలువలో ఉన్న మరమ్మత్తులు, మిగిలిన పనులు అన్ని పూర్తి చేసి నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా చూడాలన్నారు. సీతారామ కెనాల్ ద్వారా ఉమ్మడి జిల్లాలో సుమారు 30 వేల ఎకరాలు సస్యశ్యామలం అవుతుందన్నారు. వచ్చే వర్షాకాలం సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా ఉమ్మడి జిల్లాలో ఉన్న చిన్న, మధ్యతరహ చెరువులు, ప్రాజెక్టులను నింపడానికి సన్నద్ధంగా ఉండాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అనంతరం అన్నపురెడ్డిపల్లి మండలం తొట్టి పంపు వద్ద ప్యాకేజ్ 9 పనులను మంత్రి పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, కొత్తగూడెం ఆర్డీవో మధు, ఇరిగేషన్ సీఈ శ్రీనివాసరెడ్డి, ఇరిగేషన్ ఎస్సీ శ్రీనివాసరెడ్డి, విద్యుత్ శాఖ ఎస్సీ రమేష్, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ జయలక్ష్మి , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రూ. 41 లక్షల గంజాయి పట్టివేత

మొదటి పేజీ తరువాయి

గంజాయి, కారుతో కలిపి రూ. 41 లక్ష విలువ ఉంటుందని అంచనా వేశారు.గంజాయి ని పట్టుకున్న కేసులో ముగ్గురిపై కేసు నమోదు చేశారు.గంజాయిని తీసుకు వెళు తున్నటువంటి రాజస్థాన్ కు చెందిన అనిల్ కుమార్ శర్మ ముఖేష్ కుమార్‌దేవ్‌లను అరెస్ట్ చేశారు. పాల్వంచకు చెందిన దుర్గాప్రసాద్ గంజాయి సరఫరా చేశాడని నిందితులు విచారణలో వెల్లడించారు.ఈ మేరకు ఆయనపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.ఈ దాడులలో ఏఈఎస్ తిరుపతి,ఈఐ రమేష్, హెచ్‌సిలు కరీం, బాలు, ఈసిలు సుధీర్, హరీష్, విజయ్,హనుమంతు ఉన్నారు.రాష్ట్రవ్యాప్తంగా డ్రగ్స్ నియంత్రణలో భాగంగా ఎక్సైజ్ కమిషనర్ హరికిరణ్, ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ షానవాజ్ ఖాసీం , ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటు చేశారు. ఈ డ్రైవ్ లో భాగంగా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జనార్ధన్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ గణేష్‌లు గంజాయిని పట్టుకున్న ఎన్ఫోర్స్మెంట్ టీంను అభినందించారు.

# విజయ ఇంజనీరింగ్ కాలేజీలో విజయాలే : పారుపల్లి

మొదటి పేజీ తరువాయి




ఈ సందర్భంగా కార్యక్రమానికి పాల్గొన్న వివిధ కళాశాల విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి విజయ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పారుపల్లి ఉషాకిరణ్ మాట్లాడుతూ...విద్యార్థులకు ఉన్న సమయాన్ని వృదా చేయకుండా క్రమశిక్షణతో లక్ష్యాన్ని నిర్దేశించుకొని ప్రణాళిక ప్రకారం ముందుకు పోతూ జీవితంలో ఉన్నతమైన స్థితికి చేరుకోవాలని ఆయన సూచించారు.వైస్ చైర్మన్ విజయలక్ష్మి మాట్లాడుతూ..తమ కళాశాల విద్యార్థులకు అన్నివిధాలుగా తోడ్పాటు అందిస్తుందని,అత్యాధునిక ల్యాబ్స్, లైబ్రెరీ అనుభవం వున్న అధ్యాపకులు అందుబాటులో వున్నారని ఎటువంటి డౌట్స్ వున్న విద్యార్థులకు సహారం ఎప్పుడు వుంటుందని అన్నారు.ఇప్పుడున్న పోటీప్రపంచంలో పరిస్థితుల అనుగుణంగా మెలగాలని ఎప్పటికప్పుడు సాంకేతిక పరిజ్ఞానం పెంచుతు స్కిల్ డెవలప్మెంట్ చేసి ప్రతి విద్యార్థికి ప్లెస్మెంట్ వచ్చేలా తీర్చి దిద్దుతున్నారు అమే పేర్కొన్నారు.తమ కళాశాలలో చదివిన ప్రతి విద్యార్థి ఏదో ఒక సెక్టర్లో ఉద్యోగం చేస్తున్నారని,ఇంజనీరింగ్ చదువుతున్న రెండోవ సంవత్సరం నుండే క్యాంపస్ రిక్యూట్మెంట్ ట్రైనింగ్ కల్పిస్తున్నామని ఉన్నతమైన స్థితిలో వున్న వారిని ఆదర్శంగా తీసుకుని మీ బంగారు బౌష్యత్ కోసం మార్గాలు వేసుకొని ఇటు కళాశాలకు,ఎంతో కష్టపడి చదివిస్తున్న మి తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టి వారికి మంచి పేరు తీసుకురావాలని అమే విద్యార్థులను కోరారు.ప్రిన్సిపాల్ డాక్టర్ చిన్నయ్య మాట్లాడుతూ క్యూస్పెడర్,ఎక్సెల్లర్ సంస్థలతో ఒప్పందం కుదుర్చుకున్నమని ప్రతి విద్యార్థికి ప్లేస్మెంట్ వచ్చే విధంగా కృషిచేస్తానన్నారు.ఈకార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన క్లాసికల్,గ్రూప్ నృత్యాలు,సోలో డ్యాన్స్ లు సుపరులను ఆకట్టుకున్నాయి.కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ అయోష తరుణం,డీన్ డాక్టర్ శ్రీనివాసరావు, ఏ ఒ ఫరీద్ బాబా,విభాగాల అధ్యాపకులు విద్యార్థులు,పేరెంట్స్ పాల్గొన్నారు.

# సీతారామ పనులను పరిశీలించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు




**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) -** మండల పరిధిలోని గండుగలపల్లి గ్రామంలో జరుగుతున్న సీతారామ ఎత్తిపోతల పథకం పనులను తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పనులను త్వరగతిగా పూర్తిచేసి రాబోవు వ్యవసాయ సీజన్‌కు రైతులకు నీరు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ క్రమంలోనే నూటికి నూరు శాతం నాణ్యతతో పనులు పూర్తి చేసి ఎత్తిపోతల పథకాన్ని రైతులకు అందించాలన్నారు. ఈ దిశలోనే రైతుల శ్రేయస్సు కోసం నిర్మాణం చేసిన సీతారామ ప్రాజెక్టు ద్వారా రైతులు అధిక పంటలు పండించ డానికి ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ, సీనియర్ రాజకీయ జిల్లా నాయకులు, మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కాసాని నాగప్రసాద్, నీటిపారుదలశాఖ డిఈ కృష్ణ, ఈఇ, తదితరులు పాల్గొన్నారు.

# పత్రికా స్వేచ్ఛని హరిస్తే ఊరుకోం..







**సోదాలను ముక్తకంఠంతో ఖండన.**

**జర్నలిస్టులు, వివిధ పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన, ప్రదర్శన.**

**కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్)-** పత్రికా స్వేచ్ఛను హరిస్తూ, ప్రజాస్వామ్యాన్ని పరిహసిస్తూ సాక్షి ఎడిటర్ ధనుంజయ రెడ్డి ఇంటిలో ఎలాంటి అనుమతులు లేకుండా పోలీసులు రాజకీయ ఒత్తిళ్లతో సోదాలను నిర్వహించడాన్ని నిరసిస్తూ విలేకరులతో పాటు అన్ని జర్నలిస్ట్ యూనియన్లు, వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కొత్తగూడెంలో శుక్రవారం పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించారు. తొలుత పోస్ట్ ఆఫీస్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్లకార్డులు పట్టుకొని నిరసన వ్యక్తం చేస్తూ, నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టు సంఘాల నాయకులు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు మాట్లాడారు. ఎటువంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా, ముందస్తు సమాచారం ఇవ్వకుండా సాక్షి ఎడిటర్ ధనుంజయ రెడ్డి ఇంటికి పోలీసులు వెళ్లి సోదాలు చేయడం హేయమైన చర్య అని, ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అని అభివర్ణించారు. ఏపీ ప్రభుత్వం పత్రికా స్వేచ్ఛను హరించాలని చూస్తుందని, అన్ని వర్గాల వారు ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉన్న పత్రిక స్వేచ్ఛను ఎవరు అడ్డుకోలేరని, అడ్డుకున్న వారంతా చరిత్రలో లేకుండా పోయారని విమర్శించారు. పోలీసులతో సోదాలు చేయించి భయపెట్టాలని చూస్తే అవివేకమే అవుతుందన్నారు. నిజాలను నిర్భయంగా రాస్తున్న పత్రికా స్వేచ్ఛను ఎవరు అడ్డుకోలేరన్నారు. అనంతరం పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుంచి బస్టాండ్ సెంటర్లో ఉన్న అమరవీరుల స్థూపం వరకు భారీగా ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్టాపర్లు తాండ్ర కృష్ణ గోవింద్, రాజేందర్, లక్ష్మణ్, డి వెంకటేశ్వర్లు, షఫీ, అశోక్, కురుమిళ్ళ శంకర్, సూరి, ఉదయ్, ఆదాబ్ శ్రీనివాస్, ఈశ్వర్, జర్నలిస్టు సంఘాల నాయకులు ఇమంది ఉదయ్ కుమార్, కల్లోజీ శ్రీనివాస్, రాజకీయ పార్టీ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు ఎర్ర కామేష్, గౌని నాగేశ్వరరావు, అంతోటి నాగేశ్వరరావు, కోటా శివశంకర్, వాసం రామకృష్ణ దొర, జర్నలిస్టులు జునుమల రమేష్, వాసాల శేఖర్, కృష్ణ రావు, రాము, అంతడుపుల శేఖర్, సాయి, తారక్, వీరు, ప్రవీణ్, రేశ్వంత్, రవి, అఫ్జల్, సుధాకర్, రాజ్ కుమార్ తాండ్ర ,రాందాస్ నాయక్, సూరి,మురళి, బుపేష్, సతీష్, శంకర్, రవీందర్, బాలాజీ, అనుబంధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# లిఫ్ట్ ఇరిగేషన్ పనులు వేగవంతం చేయాలి




**ప్రాజెక్ట్ పనులను పరిశీలించిన**

**రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు..**

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) -** సీతారామ ప్రాజెక్ట్ పై నిర్మిస్తున్న లిఫ్ట్ ఇరిగేషన్ పనులను వేగవంతంగా చేపట్టి అనుకున్న సమయానికి నీరందేలా చర్యలు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ- చేనేత- జోలి- మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. శు క్రవారం అయినా స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ జితేష్ వి పటేల్ తో కలిసి మండలంలో నిర్మిస్తున్న సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాంతాలను సందర్శించారు. నిర్మాణ పనుల పురోగతిపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు వేగవంతం చేయాలని, పనులు పూర్తయ్యేసరికి ప్రాజెక్ట్ పై రోడ్డు నిర్మాణం చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మండలంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తరుగు కింద అధికంగా ధాన్యాన్ని మిల్లర్లు తీసుకుంటున్నారని మంత్రి దృష్టికి రైతులు తీసుకువెళ్లారు . వెంటనే జిల్లా కలెక్టర్కు తెలియజేసి రైతుల సమస్యను పరిష్కరించాలని మంత్రి సూచించారు. అనంతరం ఆయన ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం లోని యాతాలకుంటలో లిఫ్ట్ ఇరిగేషన్ పనుల పై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన వెంట పలు శాఖల అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

# బిజెపి పార్టీలో పలువురు చేరికలు



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** మండలంలోని పలు పార్టీలకు చెందిన నాయకులు శుక్రవారం బిజెపి పార్టీ మండల అధ్యక్షులు జుబ్బురు రమేష్ ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారిని బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి కొత్తగూడెం క్యాంప్ కార్యాలయంలో పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ గ్రామస్థాయిలో బిజెపి పార్టీని బలోపేతం చేసి జరగబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో బీజేపీ పార్టీ గెలుపుకు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పార్టీ మండల సీనియర్ నాయకుడు బాల వెంకటరెడ్డి, మొగిలి రామకృష్ణ, బన్నె శ్రీనివాసరావు, పుల్లూరి వెంకట్ గౌడ్, ఓగ్గు నాగేశ్వరావు, తదితరులు ఉన్నారు.

# వర్షం నీటిని వృధా చేయకండి.. ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలి

**డిఆర్ డిఏ పిడి విద్యాచందన..**



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** వర్షం నీరు వృధా చేయకుండా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని లోకల్ బాడీ అడిషనల్ కలెక్టర్, డిఆర్డిఏ పిడి విద్యా చందన సూచించారు. శుక్రవారం ఆమె జిల్లా సీఈఓ నాగలక్ష్మి తో కలిసి మండలంలో పర్యటించిమర్రిగూడెం, అబ్బుగూడెం, అన్నపురెడ్డిపల్లి పంచాయతీ గ్రామాల్లో జరుగుతున్న పంచాయతీ అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలలో తప్పనిసరిగా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని, ఇంకుడు గుంతల ప్రాముఖ్యత గురించి ప్రజలకు అవగాహన కల్పించి ఇంటి పరిసరాల్లో ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వారి వెంట ఎంపీడీవో కావూరి మహాలక్ష్మి ఎంపీఓ షేక్ షబ్నా,ఏపీవో ప్రమీల,పంచాయతీ కార్యదర్శులు పాష బాలాజీ, గురునాథరావు, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఆంగోతు వెంకటేశ్వర్లు, ఎస్టి హాస్టల్ వార్డెన్ వీరన్న, ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్లు శ్రీను, ఫీల్డ్ అసిస్టెంట్లు, తదితరులు ఉన్నారు.

# పట్టణ ప్రజలు మున్సిపల్ సిబ్బందికి సహకరించండి

**మున్సిపల్ కమిషనర్ చింత శ్రీకాంత్**



**ఇల్లందు,సూర్య (మేజర్ న్యూస్)-** పట్టణ ప్రజలు మున్సిపల్ సిబ్బందికి సహకరించి, పట్టణ పరిశుభ్రతకు సహకరించాలని ఇల్లందు మున్సిపల్ కమిషనర్ సిద్ధ శ్రీకాంత్ కోరారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి బుధ, శనివారం మాత్రమే ఇళ్లలో నుండి వచ్చిన పొడి చెత్తను మున్సిపల్ సిబ్బందికి అందజేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా స్థానిక 19 వ వార్డులో నిర్వహించిన ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వార్డుల్లో ప్రజలు పొడి చెత్తను నిలువ చేసేందుకు ప్రతి ఒక్కరికి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో సంచులను పంచడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మేనేజర్ అంకుషావలి, మాజీ కౌన్సిలర్ రేళ్ళ నాగలక్ష్మి, మహిళా సంఘాలు వార్డు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి కేటీ రామారావుని కలిసిన దిండిగల రాజేందర్



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) -** మిట్టపల్లికి వచ్చిన మాజీ మంత్రి కే.టి.రామారావుని తెలంగాణ ఉద్యమ వ్యవస్థాపక సభ్యుడు దిండిగలరాజేందర్ మర్యాదపూర్వ కలిసి పూల బొకేలు అందజేసి స్వాగత శుభాకాంక్షలను తెలిపారు. ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గం తల్లాడ మండలం మిట్టపల్లి గ్రామంలో స్వర్గీయ రాయల శేషగిరిరావు, డీసీఎంఎస్ చైర్మన్ విగ్రహ ఆవిష్కరణకు మాజీ మంత్రి , టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటి రామారావు కు హెలిపాడ్ వద్ద ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షులు, తెలంగాణ ఉద్యమ నాయకులు దిండిగాల రాజేందర్ పుష్ప గుచ్చము ఇచ్చి స్వాగతం పాలికారు. రాజేందర్ వెంట టీబీజీకేఎస్ నాయకులు సుదర్శనం రంగనాథ్ , మహమ్మద్ జాఫర్, మహమ్మద్ జబ్బార్ , మునిగంటి శివ , మొహమ్మద్ అక్బర్ తదితరులు కూడా ఉన్నారు.

# ఎలుపల్లి శ్రీను మృతి సిఐటీయుకు తీరని లోటు



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్). -** బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) కార్యకర్త ఏలుపల్లి శ్రీను మృతి సిఐటీయూ కు తీరని లోటు అని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబీ అన్నారు. బిల్డింగు వర్కర్స్ యూనియన్ సిఐటియు కార్యకర్త ఎలుపల్లి శ్రీను మూత్ర పిండాల వ్యాది తో చికిత్స పొందుతూ అనారోగ్యం కారణంగా నిన్న గురువారం మృతి చెందారనీ, భార్య ఇద్దరు కుమారులు ఉన్నారని తెలిపారు. ఆయన మృతి కి స్థానిక మార్కెట్ బిల్డింగ్ వర్కర్స్ అడ్డా పై సంతాప సభ నిర్వహించారు. తాళ్లూరి కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ సభలో సిఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి పాల్గొని మాట్లాడుతూ గత మూడున్నర దశాబ్దాలుగా బిల్డింగ్ వర్కర్ గా పనిచేస్తున్న శ్రీను మరణం బాధాకరని అన్నారు. ఆయన మృతికి సంతాపం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి నీ తన తరుపున సిఐటియు యూనియన్ తరుపున తెలిపారు. ఈ కార్యక్రమంలో మహమూద్, సత్యనారాయణ కోరి భద్రు లక్ష్మణ్ పాసి రాము పాసి,సుగుణ, సామ్య్,రమేష్ పాల్గొన్నారు.

## ఈనెల 20న దేశ వ్యాప్తంగా సమ్మెను జయప్రదం చేయండి

**టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు గోపాల్ రావు**

**సమ్మె గోడ ప్రతుల ఆవిష్కరణ**



జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)- ఈనెల 20న దేశ వ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు జరుగుతున్న సార్వత్రిక సమ్మె లో కార్మికులు అదిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ) జిల్లా ఉపాధ్యక్షులు ఏదులాపురం గోపాలరావు పిలుపునిచ్చారు. శుక్రవారం జూలూరుపాడు లో కార్మికులతో కలిసి సమ్మె గోడ పత్రికలను ఆవిష్కరించారు.గోపాలరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక,రైతు,ప్రజా వ్యతిరేక విధానాలను అమలుకు పూనుకున్నదని ఆరోపించారు. 29 కార్మిక చట్టాలను,పోరాడి సాధించిన హక్కులను కాల రాసేందుకు ప్రయత్నిస్తుందన్నారు.కార్మికుల చట్టం సవరణ పేరుతో 4 లేబర్ కోడ్ లను తెచ్చి అమలు చెయ్యాలని చూస్తుందన్నారు.కార్మికులకు వ్యతిరేకంగా ఉన్న లేబర్ కోడ్లను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలనే సుప్రీం కోర్టు తీర్పు అమలు చేయాలని, ఆటో మోటార్,హమాలీ వర్కర్స్ కి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని,రైతాంగానికి కనీస మద్దతు ధరను ఇవ్వాలని,ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించవద్దని కార్మిక వర్గం ఒక రోజు సమ్మె చేసి నిరసన తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమ్మెలో కార్మిక సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని గోపాలరావు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు రాయల సిద్ధు,గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి బాణోత్ ధన్వంతరావు, వీరభద్రం,సేవ్యా, నవీన్,హరికృష్ణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ కగార్‌ని తక్షణమే నిలుపుదల చేయాలి

**శాంతి చర్చలకు కేంద్ర ప్రభుత్వం సిద్ధం కావాలి**

**ఏఐటిఎఫ్,ఆదివాసి సంక్షేమ పరిషత్,తుడుం దెబ్బ సంఘాల డిమాండ్**



గుండాల, సూర్య(మేజర్ న్యూస్)- ఆపరేషన్ కగార్‌ని తక్షణమే నిలుపుదల చెయ్యాలని,శాంతి చర్చలకు కేంద్ర ప్రభుత్వం సిద్ధం కావాలని ఆలిండియా ట్రైబల్ ఫోరం జాతీయ అధ్యక్షులు ముక్తి సత్యం, ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు వాగబోయిన చంద్రయ్య దొర డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ ఆదివాసులకి మరణ శాసనంగా మారిందని ఆదివాసీలను అడవి నుంచి దూరం చేయాలని అడవిలో ఉన్న ఖనిజ సంపదలను బహుళ జాతి కంపెనీలకుదొసిపెట్టే దిశగా కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని అన్నారు.దానిలోనే భాగంగానే ఆపరేషన్ కగార్ పేరుతో అమాయక ఆదివాసీలపై మావోయిస్టులు అని ముద్ర వేసి బూటకపు ఎన్కౌంటర్లు జరిపి ఆదివాసులని అంతమొందించడమే ఆపరేషన్ కగార్ లక్ష్యం అని అన్నారు.కేంద్ర బలగాలను ఆదివాసీలపై విరుచుకుపడే విధంగా చేస్తుందని ఆరోపించారు. మావోయిస్టులు లేఖ ద్వారా కేంద్ర ప్రభుత్వాలకు నాలుగు దపాలుగా శాంతి చర్చలకు సిద్ధమని తెలియచేసిన చేసినా కేంద్ర ప్రభుత్వం శాంతి చర్చలకు ఒకే చెప్పకుండా ఆపరేషన్ కగార్ నిలుపుదల చేయకుండా భూటకపు ఎన్కౌంటర్లకు పాల్పడటం సరైన పద్ధతి కాదని అన్నారు. రాజ్యాంగబద్ధంగా చర్చలు జరిపి చత్తీస్గఢ్ లో జరుగుతున్న మరణ హోమాన్ని నిలుపుదల చేసి రాజ్యాంగ నిపుణులతో శాంతి చర్చలు జరపాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం రాష్ట్ర కమిటీ సభ్యులు ఈసం కృష్ణ, తుడుం దెబ్బ మండల అధ్యక్షులు చింత వెంకట్, ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షులు పూణెం రమణబాబు, తాటి రమేష్, అరెం నరేష్,అరెం రామారావు, మొక్కళ్ళ ప్రసాద్, కల్తీ మల్లయ్య, గోగ్గేలా సాంబాశివరావు, తదితరులు పాల్గొన్నారు.

## కెటిఆర్ సభకు తరలిన బిఆర్ఎస్ నేతలు



జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) - బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తల్లాడ మండలంలో నిర్వహించే సభకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తరలి వెళ్లారు.కేటీఆర్ తొ కలసి జిల్లా టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎల్లంకి సత్యనారాయణ, వైరా నియోజకవర్గ నాయకులు లకావత్ గిరిబాబు మిట్టపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,జిల్లా డీసీఎంఎస్ మాజీ చైర్మన్ దివంగత రాయల వెంకట శేషగిరిరావు విగ్రహావిష్కరణ, మిట్టపల్లి గ్రామంలో జరిగే బహిరంగ సభలో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు,మాజీ సొసైటీ చైర్మన్ పొలుదాస్ కృష్ణమూర్తి, కాకర్ల మాజీ ఎంపీటీసీ పదిమల రాంబాబు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు భూక్యా సేవా, తాళ్లూరి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అభివృద్ధిలో అన్ని పరిశ్రమలు భాగస్వామ్యం కావాలి



**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**




కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్‌న్యూస్) – జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించేందుకు అన్ని పరిశ్రమలు సహకరించి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయం సమావేశం మందిరంలో జిల్లాలో ఎస్‌సివి, ఏడిపి, డిఎంఎఫ్‌టి, సిఆర్ఎస్, పిఎం కెఎస్ వై, ఆర్టికల్ 275,నాబార్డ్, టీజీఎఫ్డీసీ నిధుల ద్వారా పురోగతిలో ఉన్న పనులు, చేపట్టనున్న పనులపై జిల్లాలోని సింగరేణి, కేటిపిఎస్, బిటిపిఎస్, నవభారత్, ఐటిసి, టీజీఎఫ్‌డిసి పరిశ్రమల ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులతో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందనతో కలిసి జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి కేటాయించిన అన్ని రకాల నిధులను సద్వినియోగం చేసుకొని జిల్లా అభివృద్ధి సాధించాలని అన్నారు. జిల్లాలోని అన్ని పరిశ్రమలు వారు సిఎస్ఆర్ కింద ఎంత నిధులు మంజూరు చేస్తారో మే 15 లోపల నివేదికలు అందించాలని కలెక్టర్ అన్నారు. దీని ద్వారా జిల్లాలో ఎక్కడ అభివృద్ధి చేయాలి అనేది ప్రణాళికలు రూపొందించవచ్చని తెలిపారు. పరిశ్రమలు తమ చుట్టుపక్కల ప్రాంతాల అభివృద్ధికి సహకరించాలన్నారు. పరిశ్రమలు కేటాయించే సిఎస్ఆర్ నిధులను విద్య, వైద్యం, త్రాగునీరు, అంగన్వాడీల అభివృద్ధికి కేటాయిస్తామని తెలిపారు. పరిశ్రమలు కేటాయించే సి ఎస్ ఆర్ నిధులు 20 శాతం స్థానిక అవసరాలకు 80 శాతం ఇతర అవసరాలకు కేటాయిస్తామన్నారు. సి ఎస్ ఆర్ కింద పరిశ్రమలు గత సంవత్సరంలో మంజూరు చేసిన నిధుల వివరాలు తెలియజేయాలన్నారు. నవభారత్ వారు నిర్వహిస్తున్న వృత్తి విద్య తరగతులు పై విస్తృత ప్రచారం కల్పించాలని అదేవిధంగా నవభారత్ లో తయారయ్యే ఇటుకలు కేవలం రూ 6 లకే విక్రయిస్తున్నారని వాటిని ప్రభుత్వ కట్టడాలకు అభివృద్ధి పనులకు ఉపయోగించుకోవడం ద్వారా నిర్మాణవ్యయం తగ్గుతుందని కలెక్టర్ తెలిపారు. నవభారత్ పరిసర ప్రాంతాలైన జగ్గు తండా, ఎర్ర తండా అభివృద్ధికి వారి త్రాగునీటి ఇబ్బందులను తొలగించడానికి 50 శాతం నిధులు కేటాయించాలన్నారు. సెక్షన్ 135 షెడ్యూల్ 7 ద్వారా పరిశ్రమలు తమ పరిధిలోని గిరిజన ప్రాంతాల అభివృద్ధికి సహకరించాలని కలెక్టర్ కోరారు.టీజి ఎఫ్ డిసి పరిధిలో అడవిలో వెదురు, సుబాబులు, ఇప్ప, కరక్కాయ,చింత, వేప మరియు ఉసిరి విస్తృతంగా నాటడం ద్వారా గిరిజనులకు ఎంతగానో ఉపయోగపడతాయని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 27 వేల ఎకరాల్లో టిటిసి సంస్థ కోసం జామ్ ఆయిల్ సాగు రైతులు చేపడుతున్నారని, కానీ ఆ జామాయిల్ ఆకుల ద్వారా ఆయిల్ తయారీ చేయడానికి రైతులకు అవగాహన కల్పించేలా ఐటీసీ సంస్థ వారు చర్యలు చేపట్టాలని అన్నారు. దానికిగాను ఐటిసి సంస్థ ప్రతినిధి పైలెట్ ప్రాజెక్టుగా ఆకులు సేకరించి ఆయిల్ ఎంత పరిమాణంలో వస్తుందో పరిశీలించి అమలు చేస్తామని కలెక్టర్ కు తెలిపారు. ఆర్టికల్ 275 ద్వారా జిల్లాలో ట్రైబల్ వెల్ఫేర్ ద్వారా అదనపు తరగతి గదులు, మరుగుదొడ్లు, ప్రభుత్వ ఆసుపత్రులలో ఆపరేషన్ థియేటర్లు, మార్చురీలు తదితర నిర్మాణాలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.ఎస్‌సివి, ఏడిపి , నాబార్డ్, పీఎం కే ఎస్‌వై నిధులను పూర్తిస్థాయిలో వినియోగించి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ పరిశ్రమల ప్రతినిధులకు జిల్లాలో ఆరు నెలల కాలంలో చేపట్టిన అభివృద్ధి పనుల గురించి వివరిస్తూ గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా రూ 84 లక్షలు వ్యయంతో నిరుద్యోగ యువతకి ప్రభుత్వ ఐటిఐ ద్వారా వెల్డింగ్ పై శిక్షణ ఇచ్చి విద్యార్థులకు కిట్లు పంపిణీ చేశామని తెలిపారు. ఆస్పిరేషనల్ జిల్లా అభివృద్ధిలో భాగంగా జిల్లాలోని గ్రంథాలయాల్లో పుస్తకాలు, ఫ్యాన్లు, లైట్లు వంటి మౌలిక వసతులు కల్పించామన్నారు. వైద్య శాఖ పరిధిలో కేవలం ఒక్క రోజులోనే జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో అవసరం ఉన్నచోట ఫ్యాన్లు బిగించామన్నారు. డిఎంఎఫ్ టి నిధుల ద్వారా జిల్లాలోని అన్ని అంగన్వాడి లలో విద్యుదీకరణ పనులు పూర్తి చేశామన్నారు. మిషన్ భగీరథ ద్వారా జిల్లాలో త్రాగునీటి సమస్య పరిష్కరించే విధంగా అవసరమైన అన్ని చర్యలు తీసుకునేలా నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు.పోలీస్ శాఖలో వారికి కావలసిన సౌకర్యాల కల్పనకు ఎన్నో సమస్యలు ఉన్నాయని, పోలీస్ స్టేషన్లో మహిళా కానిస్టేబుళ్లు ఉన్నప్పటికీ చాలా చోట్ల మరుగుదొడ్లు లేవని, అదేవిధంగా అవసరమైనన్ని సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కాబట్టి అన్ని పరిశ్రమల సహకారంతో జిల్లాను అభివృద్ధి పథంలో నడపడానికి సహకరించాలని కలెక్టర్ కోరారు. ఈ సమీక్ష సమావేశంలో సిపిఓ సంజీవరావు, వైద్యశాఖ అధికారి భాస్కర్ నాయక్, పంచాయతీరాజ్ ఈ ఈ శ్రీనివాసరావు, ఆర్ అండ్ బిఈఈ వెంకటేశ్వరరావు, విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, మిషన్ భగీరథ ఈఈ లు తిరుమలేష్, నళిని, సింగరేణి, నవభారత్, కేటీపీఎస్, బిటిపిఎస్, ఐటిసి పరిశ్రమల ప్రతినిధులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఫాసిజం నుండి ప్రజలను కాపాడిన ఎర్ర జెండాకు 89 సంవత్సరాలు : అబ్దుల్ నబీ



ఇల్లందు టౌన్ ,సూర్య (మేజర్ న్యూస్)- హిట్లర్ పాసిజాన్ని 1945 మే 9న సోవియట్ యూనియన్ కమ్యూనిస్టు పార్టీల ఎర్రసైన్యం ఓడించి నేటి 89 సంవత్సరాలు పూర్తయిందని ఈ సందర్భంగా ఇల్లందులో జరిగిన సెమినార్లో పార్టీ జిల్లా నాయకులు అబ్దుల్ నబి పాల్గొని మాట్లాడుతూ ఫాసిజం, సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా నాడు 2వ ప్రపంచ యుద్ధం లో హిట్లర్ భూగోళం మొత్తం మీద కమ్యూనిజం లేకుండా చేస్తాడని అమెరికా పెట్టుబడిదారులు, పాలక వర్గాలు ఆశించాయని దానికి హిట్లర్ ప్రోత్సహించి రష్యా సోవియట్ యూనియన్ పై దాడి చేయించాయన్నారు. స్టాలిన్ నాయకత్వాన 2కోట్ల మంది సోవియట్ యూనియన్ ప్రజలు, సైన్యం తిరుగుబాటు చేసి ప్రాణాలు అర్పించారనీ అందులో 30 లక్షల కమ్యూనిస్టు కార్యకర్తలు ప్రాణాలొడ్డి, పాసిజాన్ని ఓడించి జర్మనీ లోని బెర్లిన్ నగరానికి హిట్లర్ ను తరిమికొట్టి అక్కడ ఎర్రజెండా ఎగురవేశారను తెలిపారు. అవమాన భారంతో హిట్లర్ ఆత్మహత్య చేసుకున్నాడనీ పేర్కొన్నారు.గత నెల రష్యన్ కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో 91కమ్యూనిస్టు పార్టీలుసమావేశమై సామ్రాజ్యవాదం, ఫాసిజానికి వ్యతిరేకంగా భవిష్యత్‌లో పోరాటాలను ముందుకు తీసుకెళ్లాలని తీర్మానించాయన్నారు. భారత దేశంలో ఇలాంటి ఫాసిస్టు ధోరణులకు వ్యతిరేకంగా శ్రామిక వర్గాన్నీ,ప్రజలను చైతన్యం చేస్తూ శ్రామికవర్గ పోరాటాలను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి కృష్ణ, మన్యం మోహన్ రావు, ఈసం వెంకటమ్మ, వాసం రాము, మహమూద్, సత్యనారాయణ కోరి, వాసం మాధవి, దుర్గాలాల్ పాసి, వీరయ్య,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ ఎంపీటీసీ సతీష్ కుమార్



జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) - కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాకర్ల మాజీ ఎంపీటీసీ పొన్నెకంటి సతీష్ కుమార్ కాకర్ల గ్రామానికి చెందిన చౌకాల నర్సింహారావు వెంకమ్మ దంపతుల కుమార్తె వివాహ వేడుకలో పాల్గొన్నారు.నూతన వధూవరులు అమూల్యా మధు లకు వివాహ శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో జూలూరుపాడు మండలం యువజన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు జిడుగు రాఘవ, కాంగ్రెస్ పార్టీ నాయ కులు చెరుకుమల్లి నవీన్, కొండే గోపాలరావు, మందనపు బాబు, కంచిపోగు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ ల లక్ష్యంగా దాడిచేయడం దుర్మార్గచర్య

**- ఏపీ ప్రభుత్వ తీరును నిరసిస్తూ కదం తొక్కిన జర్నలిస్ట్ లు**

**- సాక్షి ఎడిటర్ ధనుంజయ్ రెడ్డి ఇంటిపై దాడిని ముక్తకంఠంతో ఖండించిన జర్నలిస్ట్ యూనియన్ లు**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

జర్నలిస్ట్ ల లక్ష్యంగా దాడిచేయడం దుర్మార్గచర్యని, సాక్షి ఎడిటర్ ధనుంజయ్ రెడ్డి ఇంటిపై ఏపీ ప్రభుత్వం పోలీసులతో దౌర్జన్యానికి పాల్పడటాన్ని ఖండిస్తూ జర్నలిస్ట్ సంఘాలు ముక్తకంఠంతో నిరసనను వ్యక్తం చేశాయి. ఏపీ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలతో జర్నలిస్ట్ లను భయభ్రాంతులకు గురి చేయాలని చూస్తోందని విమర్శించారు. సాక్షి ఎడిటర్ ధనుంజయ్ రెడ్డి ఇంటిపై ఏపీ పోలీసులు దాడిని ఖండిస్తూ శుక్రవారం జర్నలిస్ట్ సంఘాల ఆధ్వర్యంలో జెడ్పీకార్యాలయం నుంచి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. నల్ల బ్యాడ్జీల ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏపీ ప్రభుత్వ చర్యలను ఖండిస్తూ నినాదాలు చేశారు. పత్రికా స్వేచ్ఛపై, జర్నలిస్ట్ లపై ప్రభుత్వాల తీరును తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా సంఘాల నేతలు ప్రసంగించారు.

**జర్నలిజంపై ముప్పేటదాడి..**

టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి మూల స్తంభమైన జర్నలిస్ట్ వ్యవస్థపై తెలుగు రాష్ట్రాల్లో దాడి జరుగుతోందన్నారు. అధికారంలో ఉన్న ప్రభుత్వాలు వారికి అనుకూలంగా మాత్రమే వార్తలు రాయాలని పత్రికలు, విలేకరులు, ఎడిటర్ల పై దాడులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా విజయవాడలో సాక్షి ఎడిటర్ ధనుంజయ్ రెడ్డి ఇంట్లోకి పోలీసులు అక్రమంగా జొరబడటం శోచనీయమన్నారు. ఎడిటర్ కే రక్షణ లేనప్పుడు సామాన్య జర్నలిస్టు పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. జర్నలిస్ట్ వ్యవస్థకు సంకెళ్లు వేయాలని చూస్తున్న పాలక వర్గాలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఇలాంటి దాడులను టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) ఖండిస్తోందన్నారు.

**మీడియా స్వేచ్ఛను హరిస్తున్నారు..**

టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మీడియా స్వేచ్ఛను ప్రభుత్వాలు హరిస్తున్నాయన్నారు. ఇటీవలి కాలంలో జర్నలిస్ట్ లపై దాడులు పెరిగాయని పేర్కొన్నారు. తమకు అనుకూలమైన వార్తలు ప్రచురించని పత్రికలు, ఛానల్స్ పై రాజ్యాధికారాన్ని ఉపయోగించి దాడులకు పాల్పడుతున్నా రన్నారు. ఈ దాడులను యావత్తు జర్నలిస్ట్ సమాజం ఖండిస్తోందని తెలిపారు. సాక్షి ఎడిటర్ ధనుంజయ్ రెడ్డి ఇంటిపై జరిగిన దాడికి ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో మీడియా వర్గాలపై దాడులు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.




**సాక్షి ఎడిటర్ ఇంటిపై దాడి హాస్యాస్పదం..**

టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ .. మీడియా స్వేచ్ఛమీద, వ్యక్తిగత స్వేచ్ఛ మీద దాడులు కొనసాగుతున్నాయన్నారు. సాక్షి ఎడిటర్ ధనుంజయ్ రెడ్డి ఇంటిపై కక్షపూరిత వైఖరితో, అక్కడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా వార్తలు రాస్తున్నారని దాడి చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. దీనిని టీడబ్ల్యూజేఎఫ్ ఖండిస్తోందన్నారు. ధనుంజయ్ రెడ్డి ఏమైనా నేరాలు చేశారా.. అటువంటివి ఏమీ లేకుండా కేవలం జర్నలిస్ట్ లను బెదిరించాలి.. వారిని అనుకూలంగా మలచుకోవాలనే వైఖరితో భయభ్రాంతులకు గరి చేయడం కోసం ఇటువంటి చర్యలకు పాల్పడటం సరికాదన్నారు. అక్కడ ఉన్న జర్నలిస్ట్ లను లక్ష్యంగా చేసుకుని దాడులు చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. వాస్తవాలు రాసిన జర్నలిస్ట్ లపై ఇటువంటి చర్యలకు పాల్పడటం సరికాదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రారవి, బాధ్యులు గుద్దేటి రమేష్, కొరకొప్పుల రాంబాబు, యలమందల జగదీష్, టీఎస్ చక్రవర్తి, టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నగర అధ్యక్షుడు మైసా పాపారావు, కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాస్, బాధ్యులు మోహిద్దీన్, శివానంద, టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు సయ్యద్ ఖదీర్, దువ్వా సాగర్, ఆవుల శ్రీనివాస్, కూరాకుల గోపి, వేగినాటి మాధవరావు, మహిళ ప్రతినిధులు వంగూరి ఈశ్వరి,మధుశ్రీ, సాక్షి ఎడిషన్ ఇంచార్జి కేశవ్, బ్రాంచిమేనేజర్ మోహన్ క్రిష్ణ, సాక్షిటీవీ స్టాఫర్ పి.మహేందర్ కుమార్, సాక్షి ఏసీఎం శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్ట్ మారెడ్డి నాగేందర్ రెడ్డి, సూర్య బ్యూరో పసుపులేటి సత్యనారాయణ ముద్ర కళ్యాణ్, తిరుపతిరావు,పులి శ్రీను, చక్రవర్తి మరియు సాక్షి సిబ్బంది పాల్గొన్నారు. ఏఐఎస్ఎఫ్, పీడీఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శులు ఇటికాల రామకృష్ణ,వంగూరి వెంకటేష్ లు, ఈ నిరసనకు సంఘీభావం తెలిపారు.

# దోర్నాల రిహన్య శ్రేష్ఠ పుట్టినరోజు సందర్భంగా అన్నదానం

**మధిర సూర్యా మేజర్ న్యూస్**



మధిర నియోజకవర్గ యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ దోర్నాల వెంకట రవి శిరీష ల చిన్న కుమార్తె రిహన్య శ్రేష్ఠ జన్మదిన సందర్భంగా శుక్రవారం ఆర్కే ఫౌండేషన్ మరియు ఆదరణ సేవా ఫౌండేషన్ మతిస్థిమితం లేనివారికి, అనాథలకు, అభాగ్యులకు స్వీట్లు, ఫ్రూట్స్, పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు దోర్నాల రామకృష్ణ నిస్సిహారిణి లు దోర్నాల రవి దంపతులకు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ రిహన్య శ్రేష్ఠ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాస్టర్ చిరంజీవి, గురుకుల ఇంగ్లీష్ లెక్చరర్ మారబత్తుల సుధాకర్, దోర్నాల రామకృష్ణ, దోర్నాల కుటుంబరావు, దోర్నాల కోటేశ్వరరావు, పెసరమెల్లి కృష్ణ, మాదుగుల మరియదాసు, మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఐకెపి కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ ముజ మ్మిల్ ఖాన్



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజ్మిల్ ఖాన్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. పెనుబల్లి మండలం మండాలపాడులోని శుక్రవారం కలెక్టర్ ఐకెపి కేంద్రాన్ని సందర్శించి రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రోజులు గడుస్తున్న తమ ధాన్యాన్ని తరలించడం ఆలస్యమవుతుందని, గన్ని బ్యాగులు, లారీల కొరత ఉందని రైతులు తెలపడంతో సమస్యలను రెండు మూడు రోజుల్లో పరికరిస్తామని కలెక్టర్ రైతులకు హామీ ఇచ్చినట్లు సమాచారం. అదేవిధంగా ఏరుగట్లలో మరో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని రైతులకు కోరడంతో అనుకూలంగా స్పందించి వచ్చే సీజన్ కి మరో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటును పరిశీలిస్తామని కలెక్టర్ ముజ్మిల్ ఖాన్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ గంట ప్రతాప్, ఏపిఎం జ్యోతి, ఆర్ ఐ భాస్కర్, సిసి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి దేవతామూర్తుల ప్రతిష్ట కార్యక్రమాలు..

**-వెంకట సాయి నగర్ కాలనీలో దేవతామూర్తుల ప్రతిష్ట కార్యక్రమాలు..**

**నేటి నుంచి మొదలైన పూజా కార్యక్రమాలు..**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి అప్పాయిగుడెం మే9)మండలంలోని శ్రీవెంకట సాయి నగర్ కాలనీలో ఈనెల 9వ శుక్రవారం నుంచి 12వ ఆదివారం వరకు.. బొడ్రాయి,ముత్యాలమ్మ తల్లి, శ్రీను ఆంజనేయ స్వామి విగ్రహాల ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు జరుపబడతాయని మండల భక్తజనులకు తెలియజేస్తున్నాము. భక్తజనులు వెంకట సాయి నగర్ కాలనీకి వచ్చి దేవతామూర్తుల ఆశీర్వాదం తీసుకొని తీర్థప్రసాదాలను స్వీకరించవలసిందిగా ఆలయ కమిటీ తెలియజేస్తుంది.



వెంకట సాయి నగర్ కాలనీ నిర్మాణం జరిగింది దగ్గర నుండి ఇప్పటివరకు ఎలాంటి దేవతామూర్తులను స్థాపించకపోవడం వెంకట సాయి నగరం నిర్మాణం జరిగింది. దగ్గర నుండి ఇప్పటివరకు ఎలాంటి దేవతామూర్తులు లేకపోవడం ఆ కాలనీ వాసులంతా తమకు తోచిన విధంగా వేసుకొని దేవతామూర్తులను తమ కాలనీలో విగ్రహ ప్రతిష్టను ఘనంగా నిర్వహించుకుంటున్నారు. శుక్రవారం నుండి పూజా కార్యక్రమాలు ప్రారంభమై. తొలి రోజు సామూహిక కుంకుమార్చన కార్యక్రమాలు జరిగాయి. శ్రీ వెంకట సాయి నగర్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు చాందావత్తు లక్ష్మణ్, కత్తి భాస్కర్,కమిటీ సభ్యులు పర్యవేక్షణలో అంగాంగ వైభవంగా జరిగాయి. ఈనెల 11వ తేదీన బొడ్రాయి,ముత్యాలమ్మ తల్లి,శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహాల ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు జరుగుతాయని కమిటీ సభ్యులు తెలియజేశారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించబడును. 12వ తేదీన గ్రామదేవతలకు బోనాల సమర్పణ కార్యక్రమం ఉంటుందని ఈ కార్యక్రమాన్ని పూర్ణాహుతితో ముగింపు జరుగుతుందని కమిటీ సభ్యులు తెలియజేశారు.

# ఖమ్మం జిల్లా ఐఎన్టీయుసి వర్కింగ్ ప్రెసిడెంట్ యాకుబ్ పాషా కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్ లో చేరిక

**తల్లాడ సూర్య మేజర్ న్యూస్ :-**



మండల పరిధిలోని మిట్టపల్లి నందు జరిగిన తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, బిఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సభలో ఖమ్మం జిల్లా ఐఎన్టీయుసి వర్కింగ్ ప్రెసిడెంట్ యాకుబ్ పాషా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆధ్వర్యంలో చేరారు. కేటీఆర్ యాకుబ్ పాషాకు బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పాషాతో పాటు ట్రాలీ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ స్వామి,ఐఎన్టీయుసి హమాలీ వర్కర్స్ బిఆర్ఎస్ పార్టీలో చేరారు.

# ఘనంగా సత్యనారాయణ స్వామి కళ్యాణం

**- పాల్గొన్న సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్**





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

పెనుబల్లి మండలం బయ్యన్నగూడెం గ్రామంలో కొలువైన శ్రీ సత్యనారా యణ స్వామి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ శ్రీ సత్యనారా యణ స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ, గ్రామ పెద్దలు ఎమ్మెల్యే రాగమయిని ఆలయం మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండల కాంగ్రెస్ నాయకులు పంది వెంకటేశ్వరరావు, సోమరాజు సీతారామారావు,చీకటి రామారావు, ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ, కావిటి శ్రీను, దొంతు మాధవరావు, వసుమర్తి విశ్వనాథ్, మిట్టపల్లి కిరణ్ కుమార్, గోగినేని రమేష్, మేకతోట్టి కాంతయ్య, భూఖ్య ప్రసాద్, వంగా నిరంజన్ గౌడ్, ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య కేంద్రం ప్రజలకు పూర్తి భరోసా ఇవ్వాలి..

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, -వైద్యానికి అత్యంత ప్రాధాన్యత.**

**-తల్లి, పిల్లల ఆరోగ్య సంరక్షణలో వైద్య సిబ్బంది కృషి అవసరం.**

**-కల్లూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కమ్యూనిట్ హెల్త్ సెంటర్ లను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

రాష్ట్ర ప్రభుత్వం వైద్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.శుక్రవారం కల్లూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ హెూమియో వైద్యశాల, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని ఫార్మసీ, ప్రాథమిక పరీక్ష గది, ఎక్స్ రే, ఆసుపత్రిలో మందుల నిల్వలు, సాధారణ ప్రాథమిక వైద్య సేవలు, గర్భిణీ మహిళలకు అందుతున్న సేవలు, ఆసుపత్రి నిర్వ హణ, ప్రజలకు అందించనున్న చికిత్సలు, క్యాజువాలిటీ, ఓపీ సేవలు, ల్యాబ్ లో నిర్వహిస్తున్న వైద్య పరీక్షలు, చిన్నారులకు ఇచ్చే వ్యాధి నిరోధక టీకాల స్టాక్, వివిధ రకాల ఔషధ వివరాలను కలెక్టర్ పరిశీలించారు. గర్భిణ ులకు అందించు వైద్య సేవలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు సూచనలు అందించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో రికార్డుల నిర్వహణ పకడ్బందీగా ఉండాలని అన్నారు. ఆసుపత్రిలో జరుగుతున్న ప్రసవాల గురించి వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. 30 పడకల ఆసుపత్రిలోని క్యాజువాటీ లో నేరుగా రోగులతో మాట్లాడి, వారికి అందుతున్న వైద్య సేవలు గురించి కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనదని, రోగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వైద్య చికిత్సలు అందించాలని అన్నారు. ప్రభుత్వం వైద్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, రోగులతో సేవాభావంతో మెలుగుతూ, మెరుగైన వైద్యసేవలు అందించాలని తెలిపారు. ఆసుపత్రిలో మందుల కొరత లేకుండా స్టాక్ పూర్తికాక ముందే ఇండెంట్





చేసి మందులను నిల్వ ఉంచుకోవా లన్నారు. డాక్టర్లు, వైద్య కేంద్రం అభివృద్ధి కోసం అవసరమైన వనరులు, కావాలసిన సిబ్బంది భర్తీ, మెడికల్ ఎక్విప్‌మెంట్ మౌళిక సదుపాయాల పెంపుదలపై ప్రతి పాదనలు సిద్ధం చేయాలని జిల్లా వైద్య, ఆరోగ్య అధికారిణి ని కలెక్టర్ ఆదేశిం చారు.సురక్షిత ప్రసవ కేలండర్ ప్రకారం గర్భిణీ స్త్రీలకు సరైన మందులు, సూచనలు ఇవ్వడం, సాధారణ ప్రసవాలపై ఆశా కార్య కర్తలు అవగాహన కల్పించాలని, విధిగా మందులను అందించాలని, దగ్గర ఉండి గర్భిణీలు క్రమం తప్పకుండా ఐరన్, విటమిన్ టాబ్లెట్లు వేసుకునే విధంగా చూడాలని తెలిపారు. తల్లి, పిల్లల ఆరోగ్య సంరక్షణ లో వైద్య సిబ్బంది కృషి చాలా అవసరమని కలెక్టర్ అన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులతో సిబ్బంది ప్రవర్తన విధానం మరింత మెరుగ్గా ఉండాలని, మనం ప్రజలకు సేవ చేయడం కోసం ఉన్నామనే ఆలోచనా విధానంతో పని చేయాలని, పేషెంట్లతో మర్యాదగా ప్రవర్తించడం, సేవా దృక్పథంతో పని చేయడం వైద్య శాఖలో చాలా అవసరమని అన్నారు. ఆసుపత్రి సిబ్బంది అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు కావడానికి వీలు లేదని, ఆసుపత్రి సిబ్బంది సకాలంలో హాజరు కావాలని అన్నారు. ఆసుపత్రిలో ఉన్న ప్రతి మందుల వివరాలను తెలిసేలాగా బోర్డు పై వివరాలను నమోదు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట వైద్యాధికారులు రమేశ్, నవ్యకాంత్, కల్లూరు మండల తహసీల్దార్ పి. సాంబశివుడు, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

# 4 నెలల్లో యాతాలకుంట టన్నెల్ పూర్తి చేయాలి....

**-రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు**

**-5 నియోజకవర్గాలకు ఈ సంవత్సరమే సీతారామ ద్వారా సాగునీరు సరఫరా**

**-యాతాలకుంట టన్నెల్ పనులను పరిశీలించి, అధికారులతో సమీక్షించిన మంత్రి తుమ్మల**



**ఖమ్మం (సూర్య బ్యూరో):/సత్తుపల్లి, మే 09:**

సీతారామ ఎత్తిపోతల పథకం యాతాలకుంట టన్నెల్ పనులు 4 నెలల్లో పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.శుక్రవారం సత్తుపల్లి మండలం యాతాలకుంటలో సీతారామ ప్రాజెక్టు క్రింద నిర్మిస్తున్న యాతలకుంట టన్నెల్ నిర్మాణ పనులను పరిశీలించి, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ లు ముజమ్మిల్ ఖాన్, జితేష్ వి. పాటిల్ లు, అశ్వారావుపేట, సత్తుపల్లి ఎమ్మెల్యే లు జారే ఆదినారాయణ, మట్టా రాగమయి లతో కలిసి, సంబంధిత అధికారులతో మంత్రి సమీక్షి ంచారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా మెయిన్ కెనాల్, 3 పంప్ హౌస్ లు ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించుకున్నామని, రాజీవ్ లింక్ కెనాల్ ఏర్పాటు చేసుకొని రాబోయే వానాకాలం దుమ్ముగూడెం ఆనకట్టకు గోదావరి నీరు రాగానే వైరా ప్రాజెక్టుకు, పినపాక నియోజకవర్గం తుమ్మలపల్లి వద్ద మారేడుపాక ఎత్తిపోతల పథకం ప్రారంభించి 25 వేల ఎకరాల ఆయకట్టు, కొత్తగూడెం నియోజకవం ్గంలో యూటిలు ఏర్పాటు చేసుకొని అన్ని చెరువులకు నీళ్ళు వదిలేటట్లు ఏర్పాటు చేయాలని అన్నారు.సత్తుపల్లి ట్రంక్ టన్నెల్ 1.8 కిలోమీటర్లకు గాను 1.2 కిలో మీటర్లు పూర్తయిందని, పెండింగ్ ఉన్న 600 మీటర్ల పనులు 4 నెలల్లో పూర్తి చేయాలని, అవసరమైతే మరో నిచ్చెన పెట్టుకో వాలని, అప్పటి లోపు అవసరమైన అక్వాడెట్ లు, ఇతర నిర్మాణాలు పూర్తి చేయాలని అన్నారు. శాసనసభ్యులతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన భూ సేకరణ చేపట్టాలని అన్నారు.వానాకాలం పంట సమయంలో గోదావరి జలాలు రైతులకు ఉపయోగపడాలని, ప్రభుత్వం రాజీవ్ కెనాల్, యాతాలకుంటపై చేసిన ఖర్చు సద్వినియోగం కావాలని అన్నారు. ఖమ్మం, కొత్తగూడెం జిల్లాలు సస్యశ్యామలం కావాలనే ఆకాంక్షతో ఈ ప్రాజెక్టు చేపట్టామని, దీనిని పూర్తి చేయాలని అన్నారు. సత్తుపల్లి, పినపాక, మధిర, వైరా, అశ్వారావుపేట నియోజకవర్గాలకు ఈ సంవత్సరమే సాగునీరు అందాలని అన్నారు. వైరా ప్రాజెక్టు క్రింద లక్ష 30 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని అన్నారు. నాగార్జునసాగర్ నీళ్లు రాకపోయినా రైతులకు ఇక ఇబ్బంది ఉండదని అన్నారు.సీతారామ ప్రధాన కాలువ శుభ్రం చేయాలని, నీరు వదిలితే త్వరగా వైరా ప్రాజెక్టులోకి నీళ్లు వెళ్లేలా చూసుకోవాలని అన్నారు. క్షేత్రస్థాయిలో ఎటువంటి సమస్యలు వచ్చిన కలెక్టర్ దృష్టికి తీసుకొని పోవాలని అన్నారు. ప్రతి సమస్య వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, అటవీ అభ్యంతరాలు, భూసేకరణ, లీగల్ సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇర్రిగేషన్ సిఇ ఏ. శ్రీనివాస రెడ్డి, ఎస్ఇ ఎస్. శ్రీనివాస రెడ్డి, ట్రాన్స్కో ఎస్ఇ శ్రీనివాసా చారి, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్ గౌడ్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.









# యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి....

-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్,-అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోకుండా ఉండేలా తగిన ఏర్పాట్లు చేయాలి

-రైతులకు ఎటువంటి కోతలు లేకుండా ధాన్యం కొనుగోలు చేపట్టాలి.

-మార్కెట్ డిమాండ్ అనుగుణంగా పంట సాగు చేస్తేనే రైతులకు మేలు

-పెనుబల్లి మండలం లో క్షేత్రస్థాయిలో పర్యటించి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం (సూర్య బ్యూరో):/పెనుబల్లి మే-09:**
రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ధాన్య కొనుగోళ్లు పూర్తిచేయాలని, ధాన్యంలో తాలు లేకుండా, తేమ శాతం రాగానే సీరియల్ ప్రకారం కాంటా వేసి లారీల ద్వారా ధాన్యం వెంటనే మిల్లులకి తరలించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్, పెనుబల్లి మండలంలో పర్యటించారు. మండాలపాడు గ్రామంలో గులాబీ గ్రామ సమైక్య ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రంలో నిర్వహణ రిజిష్టర్లు, రైతులు తెచ్చిన ధాన్యం తేమశాతం, గన్నీ బ్యాగుల వివరాలు పరిశీలించారు. రైతులతో కలెక్టర్ ఏ రకం ధాన్యం తీసుకువచ్చారని అడిగారు. ఎచ్ఎంటి 1630 రకం వడ్లు తీసుకువచ్చామని చెప్పుతూ రైతులు పలు సమస్యలు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. వాతావరణం చూస్తే ఎప్పుడు అకాల వర్షం వస్తే చేతికి వచ్చిన పంట నష్టపోతామని కొనుగోలు వేగవంతం చేయాలని రైతులు కోరారు. ఇప్పటివరకు ఎంత శాతం ధాన్యం వచ్చిందో, ఎంత మొత్తాన్ని మిల్లులకు పంపించారో అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజు ఎన్ని లారీలు తరలించబడుతున్నాయి, ఒక్కో లారీలో ఎన్ని ధాన్య బస్తాలు ఉన్నాయి అనే వివరాలు నిరంతరం నమోదు చేసి, తగిన రికార్డులు నిర్వహించాలని, ధాన్యం నిల్వలు సమయానికి మిల్లులకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రతి కేంద్రంలో నిల్వల పరిస్థితిని ప్రతిదినం సమీక్షిస్తూ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోకుండా భద్రంగా నిల్వ ఉండేలా తగిన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రైతులకు అవరోధాలు లేకుండా, సాఫీగా కొనుగోలు ప్రక్రియ కొనసాగేందుకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచిం చారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని అన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో బోర్డు ఏర్పాటు చేసి టార్పాలిన్ పట్టాలు, గన్నీ బ్యాగులు ఎన్ని ఉన్నాయో, వివరాలు ఉంచాల న్నారు. వాతావరణ శాఖ సూచనలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అకాల వర్షాల వల్ల కొనుగోలు కేంద్రాలో ధాన్యం నష్టం కాకుండా జాగ్రత్తలు తీసుకు ంటున్నామని తెలిపారు. అవసరమైన మేర గన్ని బ్యాగులు, టార్ఫాలిన్ కవర్లు అందుబాటులో ఉంచామని అన్నారు. వర్షాభావ పరిస్థితుల్లో అప్రమత్తంగా ఉంటూ పంటకు టార్ఫాలిన్ కవర్లు కప్పాలని కలెక్టర్ తెలిపారు. రైతులు వరి కాకుండా ప్రత్యామ్నాయ పంటల సాగు దిశగా దృష్టి సారించాలని, ఆయిల్ పామ్ పంటలో ఎటువంటి లేబర్ ఖర్చు ఉండదని, వాతావరణ సమస్యలు ఉండవని, ఎకరానికి లక్ష కంటే అధికంగా ఆదాయం వస్తుందని, దీనిపై అధికారులతో అవగాహన సమావేశం నిర్వహి స్తామని రైతులు పాల్గొని ఆయిల్ పామ్ సాగు చేయాలని కలెక్టర్ కోరారు. మార్కెట్ లో ఉన్న డిమాండ్ అనుగుణంగా పంటలను సాగు చేయాలని కలెక్టర్ సూచించారు. కార్బైడ్ రహిత మామిడి పండిస్తే డిమాండ్ ఉందని గమనించి, రైతు ఆ దిశగా సాగు చేస్తే త్వరగా మంచి విలువతో అమ్ముకోవచ్చని అన్నారు. ధాన్యం తరలింపు సమయంలో కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీ సమస్యలు రాకుండా ముందస్తుగా ప్లానింగ్ చేసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు కేటాయించిన రైస్ మిల్లులకు మాత్రమే ధాన్యం తరలించాలని సూచించారు. రవాణా సమస్య రాకుండా అవసరమైన లారీలు కొనుగోలు కేంద్రాల వద్ద అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు . ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే డేటా ఎంట్రీ చేయాలని అన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేస్తూ జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా పర్యవేక్షణ చేపట్టాలని, ఏ దశలోనూ రైతులకు ఇబ్బందులు కలగకుండా అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ఈ తనిఖీలలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి డి. పుల్లయ్య, పెనుబల్లి తహసీల్దారు గంటా ప్రతాప్, రైతులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## మంత్రి పొంగులేటిని కలిసిన టీచర్స్ నేత గురుప్రసాద్





**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**
రాష్ట్ర గృహనిర్మాణ సమాచార రెవెన్యూ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వివాహ వార్షికోత్సవ సందర్భంగా హైదరాబాద్ సెక్రటేరియట్ లోని వారి చాంబర్లో కలిసి శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి గురుప్రసాద్.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**



ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని, ఏదులాపురం కు చెందిన తేలూరి బాలకృష్ణకు రూ.30 వేల విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కును స్థానిక సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో లబ్ధిదారుడికి శుక్రవారం అందజేశారు . అనారోగ్య సమస్యలతో బాధపడుతూ.. ఆసుపత్రి చికిత్స కోసం సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ గ సహకారంతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సిఫారసు ద్వారా మంజూరు అయింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు చెరుకుపల్లి భాస్కర్ , మండల సమితి సభ్యులు దండి రంగారావు, వెంపటి సురేందర్, వెన్నం భాస్కర్, అశోక్ రెడ్డి, ఏఐవైఎఫ్ యువజన సంఘం సభ్యులు మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి, మేళ్లచెరువు సాయి, మామిడి కిరణ్, రామిశెట్టి ప్రదీప్, ఏఐటీయూసీ నాయకులు టేకుమట్ల శ్రీను, ఏర్పుల బాలు ,ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

-త్వరలో అక్రెడిటేషన్లు, ప్రొఫెషనల్ కమిటీల ఏర్పాటు

-టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందానికి మంత్రి పొంగులేటి హామీ





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
జర్నలిస్టుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఒక్కొక్కటిగా వాటి పరిష్కారానికి కృషి చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీని వాస్ రెడ్డి హామీ ఇచ్చారు. శుక్రవారం నాడు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యద ర్శులు కే. విరాహత్ అలీ, కే. రాంనారాయణల నేతృత్వంలో యూనియన్ ప్రతినిధి బృందం మంత్రి శ్రీనివాస్ రెడ్డితో సచివాలయంలోని ఆయన ఛాంబర్ లో సమావేశమై జర్నలిస్టుల వివిధ సమస్యలపై చర్చించింది. ఎన్నికల సమయంలో, కాంగ్రెస్ మేనిఫెస్టోలో జర్నలిస్టుల సంక్షేమాన్ని పొందుప ర్చడంతో జర్నలిస్టులు ఎంతో హర్షించారని, అయితే ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర అవుతున్నా ఇంకా ఏ ఒక్క సమస్యకు పరిష్కారం దక్కకపోవ డంతో జర్నలిస్టుల్లో నిరాశ చోటుచేసుకుందని విరాహత్, రాంనారాయ ణలు ఆవేదన వ్యక్తం చేశారు. అక్రెడిటేషన్ల నియమావళి రూపకల్పనా కోసం ప్రభుత్వం కమిటీ వేసిందని, ఆ కమిటీ నివేదిక సమర్పించి నెల రోజులు గడుస్తున్నా ఇంకా జీవో జారీ కాలేదన్నారు. గత ప్రభుత్వం జారీ చేసిన అక్రెడిటేషన్లను ఏడాదిన్నర కాలంగా జర్నలిస్టులు రెన్యూవల్ చేసుకుంటున్న పరిస్థితి నెలకొందన్నారు. వెంటనే కొత్త అక్రెడిటేషన్లు జారీ చేసేందుకు చర్యలు చేపట్టాలని వారు కోరారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలకు వ్యతిరేకంగా ఇటీవల సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు కేవలం అర్బన్ ప్రాంతాల్లో సొసైటీల వరకే వర్తిస్తుందని, గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు కాదని వారు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. జర్నలిస్టులు తమ విధులను స్వేచ్ఛగా నిర్వర్తించేందుకు గాను వారికి రక్షణ కల్పించేందుకు, సామాజిక సేవలో నిమగ్నమైన జర్నలిస్టుల సంక్షేమం కోసం ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి ప్రభుత్వాలు అనేక జీవో లు జారీ చేసి ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేశాయని, గత పదేళ్లుగా వాటిని నిర్వీర్యం చేసారని వారు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. జర్నలిస్టులపై దాడుల నిరోధక హైపవర్ కమిటీ, వర్కింగ్ జర్నలిస్ట్స్ వెల్ఫేర్ ఫండ్ కమిటీ, వేజ్ బోర్డు సిఫారసులను పర్యవేక్షించే త్రైపాక్షిక కమిటీని ఏర్పాటు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. చిన్న, మధ్యతరగతి పత్రికల బిల్లులు పెండింగులో ఉండడం, అప్ గ్రేడేషన్ ప్రక్రియ జరగక పోవడంతో వాటి నిర్వాహకులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వారు తెలిపారు. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండలం మునగనూరు గ్రామ శివారులో ఎల్.బి.నగర్ జర్నలిస్టులకు ఏడాదిన్నర క్రితం ఇంటి స్థలాలు కేటాయించగా వారు ఇండ్లను సైతం నిర్మించుకున్నారని, అయితే ఆ స్థలాలను ఖాళీ చేయాలని గత కొన్ని రోజుల నుండి రెవెన్యూ అధికారులు లబ్దిదారులను మానసిక ఆందోళనకు గురిచేస్తున్నారని, వెంటనే ఈ సమస్యకు పరిష్కారం చూపాలని వారు మంత్రిని కోరారు. టీయూడబ్ల్యూజే విన్నవించిన ఆయా సమస్యలపై సానుకూలంగా స్పందించిన మంత్రి శ్రీనివాస్ రెడ్డి, త్వరలోనే వాటి పరిష్కారానికి చర్యలు చేపడతామని భరోసా ఇచ్చారు. మంత్రిని కలిసిన ప్రతినిధి బృందంలో యూనియన్ రాష్ట్ర కార్యదర్శులు కే. శ్రీకాంత్ రెడ్డి, జి. మధు గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ. రాజేష్, రాష్ట్ర చిన్న, మధ్యతరగతి పత్రికల సంఘం అధ్యక్షులు యూసుఫ్ బాబు, రాష్ట్ర నాయకులు మాతంగి దాస్, హెచ్.యూ.జే అధ్యక్షులు శిగా శంకర్ గౌడ్ లు పాల్గొన్నారు.

# జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పరిశ్రమల్లో పని చేసే ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలి

## – జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



**కొత్తగూడెం క్రైమ్,సూర్య (మేజర్ న్యూస్)–**

జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పరిశ్రమల్లో పని చేసే ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పేర్కొన్నారు. శుక్రవారం ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లాలోని ప్రభుత్వ,ప్రైవేట్ పరిశ్రమల భద్రతాధికారులతో ఎస్పీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. భారత్–పాకిస్తాన్ దేశాల మధ్య నెలకొన్న యుద్ధ వాతావరణం నేపథ్యంలో పరిశ్రమల యాజమాన్యాలు, భద్రతాధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అశ్వాపురం భారజల ఉత్పత్తి కేంద్రం, సారపాక ఐటీసీ, కేటీపీస్ ,బిటిపిఎస్, నవ లిమిటెడ్ కంపెనీల భద్రతాధికారులు, సంబంధిత పోలీసు అధికారులతో ఈ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పరిశ్రమలు, కంపెనీలలో ప్రస్తు త భద్రతా ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. భారత ప్రభుత్వం ఎప్పటికప్పుడు విడుదల చేస్తున్న నియమ నిబంధనలను పాటిస్తూ దానికను గుణంగా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేసుకోవాలని సూచించారు. అలారం సిస్టమ్ విధానాన్ని తమ కంపెనీల ఉద్యోగులకు, వారి కుటుం బాలకు, చుట్టుప్రక్కల ప్రాంతాల వారికి అర్థమయ్యే విధంగా ప్రాక్టీస్ చేయాలని తెలిపారు. తమ ప్రాంతాల్లోని ప్రతి ప్రదేశంలో సీసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పరిశ్రమల,కంపెనీల ప్రధాన ప్రవేశ ద్వారాల వద్ద ఇతర వ్యక్తులు లోనికి ప్రవేశించకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. అదేవిధంగా



దొంగతనాలు జరగకుండా తమ వంతు నిఘా ఏర్పాటు చేసుకుని పోలీస్ వారికి సహకరించాలని కోరారు. తమ తమ పరిసర ప్రాంతాలలో ఎవరైనా అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని సూచిం చారు. నిషేది త మావోయిస్టుల కార్యకలాపాల పట్ల కూడా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకో వాలని అధికారులకు సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లాలోని పరిశ్రమలు, కంపెనీల వద్ద గస్తీని ముమ్మరం చేయాలని సూచించారు.అత్యవసర సమయంలో ప్రజలు పాటించాల్సిన విషయాలపై అవగాహన కల్పించాలని కోరారు. ఈ సమా వేశంలో భారజల కేంద్రం కమాండెంట్ అమిత్ కుమార్, మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి, పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,సీఐలు వెంకటేశ్వర్లు,అశోక్ రెడ్డి, ఐటీసీ సెక్యూరిటీ ఆఫీసర్ మనీష్ శర్మ, కేటిపిఎస్ అసిస్టెంట్ కమాండెంట్ చంద్రశేఖర్, బిటిపిఎస్ అసిస్టెంట్ కమాండెంట్ తిరుపతి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన సీతాలక్ష్మి

## –రాయల వెంకట శేషగిరిరావు విగ్రహానికి ఘనా నివాళులు

**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)–**





బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ శుక్రవారం తల్లాడ మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా మాజీ డిసిఎంఎస్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాయల వెంకట శేషగిరిరావు కాంస్య విగ్రహాన్ని కేటీఆర్ ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి పట్టణ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. వారికి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. అనంతరం కేటీఆర్ తో కలిసి ఆమె భోజనం చేశారు. ఈ సందర్భంగా పలు రాజకీయ అంశాలపై వారితో చర్చించారు. పట్టణ పార్టీ శ్రేణులతో కలిసి రాయల వెంకట శేషగిరిరావు విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మైనారిటీ సెల్ నాయకులు ఖాజా భక్ష్, పూర్ణచందర్, నాగరాజు, షణ్ముఖ్ పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యాలయానికి తాళం వేసిన ఇండ్ల లబ్ధిదారులు

## –కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన
## –తమను ఇందిరమ్మ ఇండ్లకు అర్హులుగా గుర్తించాలని డిమాండ్



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)** మండలంలోని మాచినపేట తండా గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధి దారులు శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రధాన గేటుకు తాళం వేసి నిరసన తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల అర్హుల జాబితాలో తమ పేర్లు లేవని ప్రభుత్వ అధికారుల తీరుకు నిరసనగా ప్రధాన గేటు ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేసారు.తాము ఎన్నో ఏళ్లుగా రేకుల ఇల్లు,పూరి గుడిసెల్లో జీవనం సాగిస్తున్నామని, అసలైన అర్హులుగా ఉన్న తమను కాదని అనర్హులను ఇందిరమ్మ ఇండ్ల అర్హుల జాబితాలో పేర్లు చేర్చారని ఆరోపించారు.ప్రభుత్వ ఉన్నతాధికారులు విచారణ చేపట్టి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేసారు.

# ఐకెపి కేంద్రంలో పర్యటించిన తెలంగాణ రైతు సంఘ బృందం

## –వర్షానికి తడిచిన వరి ధాన్యాన్ని పరిశీలించిన నాయకులు
## –ప్రభుత్వం కొనుగోలు చేయాలని నరేంద్ర కుమార్ డిమాండ్

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) –**

ఐకెపి సెంటర్లో తడిసిన వరి ధాన్యాన్ని తెలంగాణ రైతు సంఘం బృందం శుక్రవారం పరిశీలించారు.గత రెండు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు ఐకెపి కేంద్రాల వద్ద ఆరబెట్టిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం తక్షణమే కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు చంద్ర నరేంద్ర కుమార్ డిమాండ్ చేసారు. నరేంద్ర కుమార్ మాట్లాడుతూ ఐకెపి కేంద్రాల వద్ద వర్షాల వల్ల తడచిన ధాన్యాన్ని ప్రభుత్వం మద్దతు ధరకు తక్షణమే కొనుగోలు చేయాలని, ధాన్యంలో తేమ శాతం తాలూ ఇతర కారణాలతో సంస్థలు కుంటి సాకులు చెబుతూ రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం చొరవ తీసుకుని నష్ట నివారణ చర్యలు చేపట్టాలని కోరారు. జిల్లా కలెక్టర్, వ్యవసాయ శాఖ అధికారులు బాధ్యత తీసుకొని జిల్లా వ్యాప్తంగా అకాల వర్షాలకు నష్టపోయిన వరి రైతులు,నష్టపోయిన మామిడి రైతులు పళ్ళ తోటలు, కూరగాయ తోటలు సాగు చేస్తున్న



టువంటి రైతాంగాన్ని అంచనా వేసి అన్నదాతకు ఆసరాగా నిలవాలని నరేంద్ర కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు, రైతు సంఘం నాయకులు యల్లంకి మధు, చెరుకుమల్లి రాజేశ్వరరావు, కొండా వీరయ్య, ఎస్కె నాగుల్ మీరా, కంచర్ల రాజు, ఎస్కె చాంద్ పాషా, పాలెపు ప్రభాకర్, సతీష్ పాల్గొన్నారు.

# హ్యాపీ బర్త్డే టూ యు మారియా...

## –రేనౌండ్ రైఫిల్ షూటర్ మారియాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పొంగులేటి..
## –సయ్యద్ సాదిక్ అలి అధ్వర్యంలో హైదరాబాదులోని సెక్రటేరియట్లో మంత్రి పొంగులేటి ఆశీర్వాదాలు పొందిన మారియా..








**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**

హ్యాపీ బర్త్డే టూ యు మారియా అంటూ ఖమ్మం జిల్లా పాలేరు నియోజ కవర్గం కూసుమంచి కి చెందిన మారియాకు రాష్ట్ర రెవెన్యూ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మారియా కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రాజ్యాంగ పరిరక్షణ వేదిక సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సయ్యద్ సాదిక్ ఆలీ సారథ్యంలో శుక్రవారం హైదరాబాద్ లోని సచివాలయం లో రాష్ట్ర రెవెన్యూ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తన చాంబర్లో కేక్ కట్ చేయించి బర్త్ డే విషెస్ తెలిపారు. మారియా రైఫిల్ శిక్షణలో భాగంగా అందుకు కావలసిన మౌలిక వసతులు, రైఫిల్ కొనుగోలు ఆర్థిక అంశాలకు చెందిన ఫైలును త్వరిత గతిన వేగవంతం చేసి ఆమె శిక్షణకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని మంత్రి హామీ ఇచ్చారు..అనంతరం మంత్రి పొంగులేటి సయ్యద్ సాదిక్ అలీతో కాసేపు ముచ్చటించారు.. ఈ మేరకు రాజ్యాంగ పరిరక్షణ వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ , మారియా తండ్రి ఖదీర్ , ఆర్ పి వి సంస్థ నాయకులు కలిమ్, మారియా సోదరుడు, ప్రముఖ పిస్తోల్ షూటర్ ఎహ్సాన్, మంత్రి పొంగులేటికు కృతజ్ఞతలు తెలిపారు...

# విద్యార్థులకు వేసవి శిక్షణ తరగతులు -ఎంఈఓ సత్యనారాయణ



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.... ప్రభుత్వ పాఠశాలల్లో వేసవి శిక్షణా శిబిరాలు నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి సత్యనారాయణ ఒక ప్రకటన ద్వారా వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మండలంలోని పి యం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వివిఎం బంజర, తెలంగాణ మోడల్ స్కూల్, టేకులపల్లి, కెజిబివి పెనుబల్లి నందు ఈ నెల 10వ తేదీ నుంచి 24వ తేదీ వరకు ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు వేసవి శిక్షణా శిబిరాలు నిర్వహిస్తారు. ఒక్కో పాఠశాలలో కనీసం వంద మంది చొప్పున విద్యార్థులకు శిక్షణ ఇచ్చేలా ప్రణాళిక రూపొందించారు. ఒక్కో కేంద్రంలో నలుగురు శిక్షకుల సహాయంతో కనీసం నాలుగు అంశాల్లో అనగా యోగా, క్రీడలు, డ్రాయింగ్, పెయింటింగ్, నృత్యం, సంగీతం మొదలైన అంశాల్లో శిక్షణను ఇస్తారు. శిక్షణ సమయాన విద్యార్థులకు స్నాక్స్, శిక్షణకులకు గౌరవ వేతనం అందిస్తారు. శిబిరాల్లో ప్రవేశానికి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు తొలి ప్రాధాన్యత ఉంటుంది. మొదటి రోజు హాజరయ్యే వారు ఆధార్ కార్డు, వారు చదువుతున్న పాఠశాల వివరాలతో హాజరు కావలెను. కావున మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సద్వినియోగం చేసుకొని తమలోని నైపుణ్యాలను పెంపొందించు కోవాలని పెనుబల్లి మండల విద్యాశాఖాధికారి విజ్ఞప్తి చేశారు.

# పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా మన సైన్యం చేపట్టిన ఆపరేషన్‌కు మద్దతుగా టిడిపి శ్రేణుల భారీ ర్యాలీ

-ఖమ్మం పార్లమెంట్ కమిటీ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి,మధిర అసెంబ్లీ నియోజకవర్గ అబ్జర్వరు గుత్తా సీతయ్య





మధిర, సూర్య మేజర్ న్యూస్ : పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా మన సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్‌తో ప్రతి భారతీయుడి హృదయం ఉప్పొంగి ంది. ఉగ్రవాదాన్ని భారత్‌పైకి ఎగదోస్తున్న పాకిస్తాన్‌కు సరైన సమయంలో సరైన రీతిలో బుద్ధి చెప్పడంతో సర్వత్రా హర్షం వ్యక్తమవుతున్నది. బుధవారం తెల్లవారుజామున పాకిస్థాన్‌లోని ఉగ్రస్థావరాలపై భారత్ సైన్యం దాడి విషయం తెలిసిన ప్రజలు సంతోషంలో మునిగితేలారు. పాకిస్థాన్‌లోని కీలక ఉగ్ర స్థావరాలపై మెరుపు దాడులతో ఆపరేషన్ సింధూర్‌ను విజయవంతంగా పూర్తి చేసిన ఇండియన్ ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్, నావీ బలగాలను యావత్ ప్రజానీకం అభినంద నలతో ముంచెత్తుతున్నది. ఈ సందర్భంగా మధిరలో ఇండి యన్ ఆర్మీకు మద్దతిస్తూ టీడీపీ శ్రేణులు పుర వీధులలో భారీ ర్యాలీ చేపట్టి జై భారత్ జై జై భారత్ పాకిస్థాన్ ముర్దాబాద్ అంటూ నినాదాలుచేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు అనంతరం స్థానిక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు, ఖమ్మం పార్లమెంట్ కమిటీ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం అధ్యక్షతన జరిగిన సమావేశంలో మధిర అసెంబ్లీ నియోజకవర్గ అబ్జర్వరు గుత్తా సీతయ్య పాల్గొని పెహల్గాం లో అమాయక పర్యాటకులపై పాక్ ప్రేరేపిత ఉగ్ర వాదులు జరిపిన కాల్పుల్లో అమరులైన వారికి నివాళులు అర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చేకూరి శేఖరబాబు వేమూరి సునీల్ కుమార్ మల్లాది హనుమంతరావు మర్నీడు పుల్లారావు చెరుకూరి కృష్ణారావు వంగాల రామకోటి గద్దల ప్రకాశరావు కోనేరు రాణి మన్నెపల్లి రత్నకుమారి పార్వతి నూతనంగా ఎన్ని కయిన వార్డ్ ల గ్రామాల కమిటీ సభ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఖమ్మం నగర అష్టదిక్కుల వైపు ఉన్న ఆంజనేయ స్వామివారి ఆలయాల విశిష్టత కరపత్రం ఆవిష్కరణ





ఖమ్మం (సూర్య బ్యూరో): ఖమ్మం కాల్వ ఒడ్డు శ్రీ సత్యనా రాయణ సహిత వీరాంజనేయ స్వామి ఆలయం నందు విశ్వహి ందూ పరిషత్ ఆధ్వర్యంలో ఖమ్మం నగర అష్టదిక్కుల వైపు ఉన్న ఆంజనేయ స్వామివారి ఆలయాల విశిష్టత కరపత్రలను ఆవిష్కరించడం జరిగింది . ఈ సందర్భంగా అధ్యక్షులు బోనాల రామకృష్ణ మాట్లాడుతూ కలియుగంలో మానవాళి అందరూ జన్మసార్థకం చేసుకోవడానికి ఉన్నది ఒకటే మార్గం భగవన్నామస్మరణం మాత్రమే . మనదేశ , సైన్య , స్వీయ రక్షణ కొరకు మే నెల 22 గురువారం శ్రీ హనుమాన్ జయంతి వరకు ప్రతి గుడిలో , ప్రతి ఇంటిలో ప్రతి ఒక్కరు తప్పనిసరిగా భక్తిశ్రద్ధలతో హనుమాన్ చాలీసా ఒకసారైనా చదవండి , మన స్తంభాద్రి నగరానికి ఒక ప్రాముఖ్యత ఉన్నది , సాక్షాత్తు ఆంజనేయస్వామి వారు ప్రజల క్షేమం కోరి అష్టదిక్కులలో స్వయంభూగా వెలసి ఉన్నారు , ప్రతి నెల స్వామివారి జన్మ నక్షత్రమైన పూర్వాభాద్ర రోజు ఈ ఆలయాలు దర్శనం చేసుకొని తరించండి అని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో విహెచ్పి జిల్లా ధర్మ ప్రసార వేంకట రాణా ప్రతాప్, జిల్లా సత్సంగ వనం రామ కిషన్, మహిళ ప్రముఖ నాగమణి ,దేవాదాయ శాఖ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు, అర్చకులు ఎస్ బి కృష్ణమాచార్యులు , ఎన్ హరికృష్ణ శర్మ , ఫణి ఆచార్యులు , బి రాజారావు , ముదుంబై పవన్ కుమార్ చార్యులు , శేఖర్ శర్మ , చిట్టా రాధాకృష్ణ శర్మ , ప్రసాద్ శర్మ , శ్రీనివాస్ , శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు .



## 10 వ తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించిన మన ఊరి బడిలోనే మీ పిల్లలను చేర్పించండి



ఖమ్మం సూర్య రూరల్ న్యూస్ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఖమ్మం రూరల్ మండలం ఆరెంపుల గ్రామంలో బడిబాట నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానో పాధ్యాయులు ఆమంచి సత్యనా రాయణ మాట్లాడుతూ.. గ్రామంలో వివిధ సెంటర్ లలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి వారికి ఈ విద్యా సంవత్సరం లో ఆరెంపుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10 వ తరగతి విద్యార్థుల రిజల్ట్స్ 100% సాధించినట్లు వివరించి పాఠశాల యొక్క విధి విధా నాలను తెలియజేస్తూ, పాఠశాల వయసుగల పిల్లలను చేర్పించవల సిందిగా కోరారు.అలాగే పాఠశాలలో లభిస్తున్న వివిధ సౌకర్యాలు ఉచిత రెండు జతల ఏకరూప దుస్తులు మరియు పాఠ్యపుస్తకాలు,నోటు పుస్తకములు, రుచికరమైన, పౌష్టిక ఆహారముతో కూడిన మధ్యాహ్న భోజనం, ఐ ఎఫ్ పి ప్యానల్స్ తో డిజిటల్ బోధన, కంప్యూటర్స్ మరియు గ్రంథాలయం, విశాలమైన ఆట స్థలము, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణములో విద్యను అభ్యసించడానికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా మంచి ఉపాధ్యాయ బృందం అందరూ క్వాలిఫైడ్ టీచర్స్ మరియు 20 సంవత్సరాల పైగా అనుభవం కలిగిన ఉపాధ్యాయులచే బోధన జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏఏ పిసి చైర్మన్ పప్పుల విజయ, ఉపాధ్యాయులు జి.కమలమ్మ,ఎం.సతీష్ ,సి హెచ్.అశోక్, ఆర్.పార్వతి గ్రామస్తులు పాల్గొన్నారు.

## బీజేపీ పార్టీ శ్రేణుల దిశానిర్దేశ కార్యక్రమం



ఖమ్మం (సూర్య బ్యూరో): ఖమ్మం మూడవ పట్టణం భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలు దార్ల మల్లీశ్వరి ఆధ్వర్యంలో రత్న గార్డెన్స్ నందు సంఘటన సంరచన కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా ఖమ్మం మూడో పట్టణ ఇన్చార్జి నల్లగట్టు ప్రవీణ్ పాల్గొని పోలింగ్ బూత్ కమిటీలు మరియు మండల కమిటీలు ఈ కార్యక్రమంలో పిట్టల వెంకట నరసయ్య , కొనతం లక్ష్మీనారాయణ , అంకతి పాపారావు , ఈదుల వీరభద్రం , ఆర్ వి ఎస్ యాదవ్ , శాసనల సాయిరాం , దార్ల శంకర్ , జంగిలి రమణా , గోనెల శివ , రేపాకుల సైదులు , దోనువాను దాస్ , సాయిదాభాయి , కొమ్మ మధు , తురక శ్రీకాంత్ , శీలం శ్రీకాంత్ , రాహుల్ మరియు మండల నాయకులు పాల్గొనడం జరిగింది .

## గాంధీచౌక్ హనుమాన్ విగ్రహం వద్ద చల్లటి మజ్జిగ స్టాల్ ప్రారంభం



ఖమ్మం (సూర్య బ్యూరో): గాంధీ చౌక్ వరప్రధాత షిరిడి సాయి మందిర్ ఆలయ చైర్మన్ డాక్టర్ వేములపల్లి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో వేసవికాలం సందర్భంగా చల్లటి మజ్జిగ స్టాల్ ను డాక్టర్ బుడిగం రమేష్ చేతుల మీదుగా ప్రారంభించబడింది . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండుతున్న తీవ్ర ఎండల పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా మూడవ పట్టణం గాంధీచౌక్ హనుమాన్ విగ్రహం వద్ద చల్లటి మజ్జిగ స్టాల్ ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు . దాతల సహాయ సహకారాలతో ప్రతిరోజు ఉదయం 11 గంటలకు ప్రారంభమై అయిపోయే వరకు మజ్జిగ పంపిణీ జరుగుతుందని అన్నారు . వివిధ పనుల మీద వచ్చి పోయే బాటసారి ల కొరకు ఈ ఎండాకాలం మొత్తం మజ్జిగ పంపిణీ ఉంటుందని తెలిపారు . ఈ కార్యక్రమంలో ప్రసాద్ , జగన్ , నిరంజన్ , సూరి నారాయణ , నాగేశ్వరావు , శీను మరియు భువనగిరి ఉమేష్ దంపతులు తదితరులు పాల్గొన్నారు .

## మే 17 లోగా లైసెన్స్ సర్వేయర్ల శిక్షణకు దరఖాస్తు చేయాలి.. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



ఖమ్మం (సూర్య బ్యూరో): మే 17 లోగా లైసెన్స్ సర్వేయర్ల శిక్షణ కొరకు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. లైసెన్స్ సర్వేయర్ల శిక్షణ కోసం అర్హత గల అభ్యర్థుల నుంచి తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు, ఆసక్తి గల అభ్యర్థులు మీ సేవా కేంద్రాలలో 100 రూపాయలు చెల్లించి దరఖాస్తు, ప్రాస్పెక్టస్ పొందా లని, మే 17 లోపు తమ దరఖాస్తులను మీ సేవ కేంద్రాల్లో మాత్రమే సమర్పించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇంటర్మీడియట్ గణితశాస్త్రం ఒక అంశంగా 60 శాతం కనీస మార్కులు సాధించిన వారు, ఐటిఐ డ్రాఫ్ట్ మెన్ (సివిల్) , డిప్లొమా (సివిల్), బీటెక్ (సివిల్) లేదా సమానమైన అర్హత గలవారు దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడించారు. ఎంపికైన అభ్యర్థులకు జిల్లా కేంద్రంలో 50 పని దినములు శిక్షణ ఇవ్వనున్నట్లు, శిక్షణ కోసం ఓసి అభ్యర్థులు 10 వేలు, బీసీ అభ్యర్థులు 5 వేలు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు 2 వేల 500 శిక్షణ ఫీజు చెల్లించాల్సి ఉంటుందని, మరిన్ని వివరాలకు 8374879945, 9705439983, 9676964860 ఫోన్ నెంబర్ల నందు సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# కేటీఆర్‌కి బీఆర్ఎస్ శ్రేణులు ఘన స్వాగతం

**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-**
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు కు తల్లాడ మండల లోని కొత్త మిట్టపల్లి పర్యటనకు వచ్చిన సందర్భంలో అపూర్వ స్వాగతం లభించింది.కొత్త మిట్టపల్లిలో శుక్రవారం జరిగిన డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ దివంగత రాయల వెంకట శేషగిరిరావు విగ్రహావిష్కరణ కార్యక్రమానికి కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.కేటీఆర్ హైదరాబాద్ నుంచి హెలికాప్టర్ ద్వారా రేజర్ల (అంజనాపురం)కు బీఆర్ఎస్ పార్ల మెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తదితర ప్రముఖులతో కలిసి చేరుకోగా పార్టీ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ తాతా మధు,మాజీ ఎమ్మెల్యే సత్తుపల్లి నియోజకవర్గ ఇంఛార్జీ సండ్ర వెంకటవీరయ్యల నాయకత్వాన గులాబీ శ్రేణులు, అభిమానులు శ్రేయోభిలాషులు ఘన స్వాగతం పలికారు. టాప్ లేని వాహనంలో కేటీఆర్,రవిచంద్ర,అజయ్ కుమార్, వెంకటవీరయ్య ,మధు తదితరులు నిలబడి ఉండగా కళాకారులు ఒగ్గుడోలు వాయిస్తూ, లంబాడీ,గుస్సాడీ నృత్యాలతో,పూలవర్షం కురిపిస్తూ పెద్ద పెట్టున నినాదాలిస్తూ గులాబీ సైనికులు అపూర్వ స్వాగతం పలికారు.బీఆర్ఎస్ యువ నాయకులు పోట్రు ప్రవీణ్,దుగ్గిదేవర యుధిష్టిర్ తదితరులు కేటీఆర్, రవిచంద్ర,అజయ్ కుమార్,మధు, వెంకటవీరయ్యలను గజమాలతో గౌరవించారు.బీఆర్ఎస్ ప్రముఖులు మిట్టపల్లిలో రాయల శేషగిరిరావు విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాల వేసి, చిత్రపటానికి పూలుజల్లి ఘనంగా నివాళులర్పించారు.పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు పొట్టన పెట్టుకున్న అమాయకులైన పర్యాటకులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ బహిరంగ సభలో బీఆర్ఎస్ శ్రేణులు రెండు నిమిషాలు మౌనం పాటించారు.

**ఆశించిన స్థాయిలో హాజరవని ప్రజానీకం**
తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సారథకుడు,పదేళ్లపాటు రాష్ట్ర ముఖ్యమంత్రిగా కొనసాగిన కెసిఆర్ తనయుడు,బిఆర్ఎస్ పార్టీ తరపున కెసిఆర్ తర్వాత ముఖ్యమంత్రి రేసులో ఉన్న బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తల్లాడ మండల పరిధిలోని మిట్టపల్లి గ్రామంలో డిసిఎంఎస్ మాజీ చైర్మన్ రాయల వెంకట శేషగిరి విగ్రహావిష్కరణకు వస్తే మండల పార్టీ శ్రేణులు ఆశించిన స్థాయిలో ప్రజలను తీసుకురాలేకపోయారని గుసగుసలు వినిపిస్తున్నాయి. అత్యంత రాజకీయ చైతన్యం కలిగిన సత్తుపల్లి నియోజకవర్గంలో రాజకీయ హేమాహేమి నాయకులకు సైతం సాధ్యపడని హ్యాట్రిక్ కొట్టిన ఏకైక





నాయకుడు సండ్ర వెంకట వీరయ్య. ఈ నియోజకవర్గంలో ప్రతి మారుమూల గ్రామంలో సైతం బి.ఆర్.ఎస్ పార్టీకి బలమైన నాయకత్వం ఉంది.ఇటువంటి నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ అగ్ర నాయకుల్లో ఒకడైన కేటీఆర్ వస్తే ఆశించిన స్థాయిలో జనాభాను తరలించడంలో పార్టీ శ్రేణులు విఫలమయ్యారని రాజకీయ మేధావులు చర్చించుకుంటున్నారు. తల్లాడ మండలంలో జరుగుతున్న రాయల విగ్రహావిష్కరణ, బహిరంగ సభ కార్యక్రమానికి సంబంధించి పూర్తి బాధ్యతలు కల్లూరు మండలానికి చెందిన యువ నాయకుడికి అప్పచెప్పటం,అతను కల్లూరు మండల ప్రజలను పోగేయడంపైనే దృష్టి పెట్టడం,కేటీఆర్ ప్రోగ్రామ్ సంబంధించి ప్రచారంలో సోషల్ మీడియా పైనే ఆధారపడటం వలనే మండల పార్టీ నాయకులు కేటీఆర్ రాకను గ్రౌండ్ లెవెల్ కి తీసుకెళ్లటంపై ఆసక్తి చూపలేదని, దీంతో మిట్టపల్లి సరిహద్దు గ్రామాల ప్రజలు శేషగిరి మీద ఉన్న అభిమానంతో హాజరయ్యారని విశ్లేషకులు భావిస్తున్నారు. ఫ్లెక్సీ ల ఏర్పాటు వద్ద నుంచి ఆధ్యాంతం ఈ కార్యక్రమాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తే రాయల శేషగిరి విగ్రహావిష్కరణ కార్యక్రమము లేదని కల్లూరు మండలానికి చెందిన నాయకుడి కార్యక్రమంలా మార్చి వేశారని శేషగిరి అభిమానులు ఒకింత అసహనానికి గురయ్యారు.

# విజయ ఇంజనీరింగ్ కాలేజీలో విజయాలే...పారుపల్లి

## -ఘనంగా విజయ వార్షికోత్సవం

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**
కళాశాల నెలకొల్పిన నాటి నుండి నేటివరకు రాష్ట్ర ,జాతీయ స్థాయిలో నిర్వహించే పోటీపరీక్షలలో విజయ్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ప్లేస్మెంట్స్ సాధించారని ఆకళాశాల చైర్మన్ పారుపల్లి ఉషాకిరణ్ తెలిపారు.కళాశాల వార్షికోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం రాత్రి గణ%శీ%గా నిర్వహించారు.ముందుగా చైర్మన్ ఉషాకిరణ్,వైస్ చైర్మన్ పారుపల్లి విజయలక్ష్మి చేతులమీదుగా జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాకతీయ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ గంటా రమేష్,లీడర్స్ ఆఫ్ ఇండియా ఆర్గనైజేషన్ సి ఈ ఓ ఎర్ర మోహనీష్,కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి పాల్గొన్న వివిధ కళాశాల విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి విజయ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పారుపల్లి ఉషాకిరణ్ మాట్లాడుతూ...విద్యార్థులకు ఉన్న సమయాన్ని వృధా చేయకుండా క్రమశిక్షణతో లక్ష్యాన్ని నిర్దేశించుకొని ప్రణాళిక ప్రకారం ముందుకు పోతూ జీవితంలో ఉన్నతమైన స్థితికి చేరుకోవాలని ఆయన సూచించారు.వైస్ చైర్మన్ విజయలక్ష్మి మాట్లాడుతూ..తమ కళాశాల విద్యార్థులకు అన్నివిధాలుగా తోడ్పాటు అందిస్తుందని,అత్యాధునిక ల్యాబ్స్, లైబ్రరీ అనుభవం వున్న అధ్యాపకులు అందుబాటులో వున్నారని ఎటువంటి డౌట్స్ వున్న విద్యార్థులకు సహారం ఎప్పుడు వుంటుందని అన్నారు.ఇప్పుడున్న పోటీప్రపంచంలో పరిస్థితులు అనుగుణంగా మెలగాలని ఎప్పటికప్పుడు సాంకేతిక పరిజ్ఞానం పెంచుతు స్కిల్ డెవలప్మెంట్ చేసి ప్రతి విద్యార్థికి ప్లేస్మెంట్ వచ్చేలా తీర్చి దిద్దుతున్నారు



అమే పేర్కొన్నారు.తమ కళాశాలలో చదివిన ప్రతి విద్యార్థి ఏదో ఒక సెక్టర్లో ఉద్యోగం చేస్తున్నారని,ఇంజనీరింగ్ చదువుతున్న రెండోవ సంవత్సరం నుండే క్యాంపస్ రిక్యూట్మెంట్ ట్రైనింగ్ కల్పిస్తున్నామని ఉన్నతమైన స్థితిలో వున్న వారిని ఆదర్శంగా తీసుకుని మీ బంగారు భౌష్యత్ కోసం మార్గాలు వేసుకొని ఇటు కళాశాలకు,ఎంతో కష్టపడి చదివిస్తున్న మి తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టి వారికి మంచి పేరు తీసుకురావాలని అమే విద్యార్థులను కోరారు.ప్రిన్సిపాల్ డాక్టర్ చిన్నయ్య మాట్లాడుతూ క్యూస్పైడర్,ఎక్సెల్లర్ సంస్థలతో ఒప్పందం కుదర్చుకున్నమని ప్రతి విద్యార్థికి ప్లేస్మెంట్ వచ్చే విధంగా కృషిచేస్తా న్నారు.ఈకార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన క్లాసికల్,గ్రూప్ నృత్యాలు,సోలో డ్యాన్స్ లు సుపరులను ఆకట్టుకున్నాయి.కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ అయోష తరుణం,డీన్ డాక్టర్ శ్రీనివాసరావు, ఏ ఒ ఫరీద్ బాబా,విభాగాల అధ్యాపకులు విద్యార్థులు,పేరెంట్స్ పాల్గొన్నారు.




# ఆశా కార్యకర్తలు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి.

## -సిఐటియు ఆధ్వర్యంలో మే 20 జాతీయ సమ్మెను జయప్రదం చేయండి

**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**



గ్రామాలలో ప్రజలకు నిరంతరం సేవలందిస్తున్న ఆశా కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఆశా కార్యకర్తల మండల అధ్యక్షురాలు సుధారాణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎరుపాలెం మండల పరిధిలోని బనిగండ్లపాడు వైద్యులు కార్తీక్ కు ఆశ కార్యకర్తలు సమ్మె నోటీసులు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూఆశాలను కార్మికులుగా గుర్తించి కనీసవేతనం 26 వేల రూపాయలు ప్రకటించాలని,లేబర్ కోడ్స్ రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మిక సంఘమైన సిఐటియు ఆధ్వర్యంలో ఈనెల 20వ తారీకున జరగనున్న జాతీయ సమ్మెను ప్రతి ఒక్క కార్మిక సంఘాలు విజయవంతం చేయాలని అనుకోరారు. ఈ కార్యక్రమంలో మండల ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన మడుపల్లి భాస్కర్ గౌడ్.....

**చింతకాని సూర్య మేజర్ న్యూస్:-**



శుక్రవారం ఖమ్మం బృందావనం గార్డెన్ లో మత్కేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బొల్లికొండ వెంకటనారాయణ -విజయలక్ష్మి దంపతుల కుమారుడు వినయ్ -మానస వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్కేపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంచం కోటేశ్వరావు,రిటైర్ టీచర్ అలవాల జనార్ధన్, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బొల్లి కొండ రామారావు, మడిపల్లి నాగేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో మోడీ చిత్రపటానికి పాలాభిషేకం....

**చింతకాని సూర్య మేజర్ న్యూస్:-**



చింతకాని మండలం నాగులవంచ మెయిన్ సెంటర్లో మండల బీజేపీ అధ్యక్షులు కొండా గోపి ఆధ్వర్యంలో భారతమాత, ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా భారతీయ జనతా పార్టీ మాజీ అధ్యక్షులు గల్లా సత్యనారాయణ హాజరయ్యారు.ఇటీవల పాకిస్తాన్ ఉగ్రవాదులు భారతదేశంలోని పహాల్గామ్ టూరిస్ట్ ప్రదేశంలో అక్రమంగా చొరబడి అమాయకులైన గౌరవ టూరిస్ట్ ప్రజలను చాలా గోరాతి ఘోరంగా తుపాకులతో కాల్చి చంపడం జరిగింది. దానికి ప్రతీకారంగా మన భారత సైన్యం ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశాలు మేరకు ఆపరేషన్ సింధూర పేరిట పాకిస్తాన్ ఉగ్రవాదులపై దాడి చేసి విజయకేతనం ఎగరవేసిన సందర్భంగా భారత సైన్యానికి అన్ని విధాల విజయం కలగాలని భారత దేశ ప్రజలందరూ సమైక్యంగా ఉండాలని ప్రధాని మోడీకి భారతమాత చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చింతకాని మండల బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు సానుభూతిపరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులపై దాడులు ప్రజాస్వామ్యాన్ని తుంచే ప్రయత్నమే






### జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్

**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)–** ఆంధ్రప్రదేశ్‌లో సాక్షి పత్రిక ఎడిటర్ ధనుంజయ్ రెడ్డిపై ఇటీవల జరిగిన హింసాత్మక దాడిని తీవ్రంగా ఖండిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పట్టణంలో స్థానిక జర్నలిస్టులు చేపట్టిన నిరసన కార్యక్రమంలో జైభీమ్ రావ్ భారత్ పార్టీ తరపున యెర్రా కామేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలాధారంగా నిలిచే నాలుగు స్తంభాల్లో పత్రికా రంగం ఒకటని,జర్నలిస్టులు అనేవారు కేవలం వార్తలు రాయడమే కాదని, వారు సామాజిక మార్పుకు మార్గదర్శకులు, చీకటిలో వెలుగులూరే దీపస్తంభాలని, ప్రజల ఆకాంక్షలకు ప్రతినిధులు అన్నారు. అలాంటి జర్నలిస్టులపై దాడి జరగడం అనేది, ఒక వ్యక్తిపై దాడి కాదని అది మాటల స్వేచ్ఛపై దాడి, నిజం తెలిపోవడానికి చేసే ప్రయత్నాలపై దాడి, ప్రజాస్వామ్య భవితవ్యంపై దాడన్నారు. ఇలాంటి దాడులు దేశంలోని విలువలపై దాడిగా భావించాలని, ప్రజల సమస్యలు,ప్రభుత్వ వైఖరులపై ప్రశ్నలు వేయడం జర్నలిస్టుల బాధ్యతని అలాంటి గొప్ప సేవ చేసే వారి పట్ల జాగ్రత్త లేకపోతే సమాజం చీకట్లోకి జారిపోతుందన్నారు. ధైర్యంగా నిజాన్ని వెలుగులోకి తెస్తున్న పత్రికా వేత్తల్ని భయపెట్టే ప్రయత్నాలు ఎప్పుడూ విఫలమవుతాయి. జేబీపీ పార్టీ తరపున జర్నలిస్టుల ఈ న్యాయ పోరాటానికి తాము అండగా నిలుస్తున్నామని,పత్రికా స్వేచ్ఛ కోసం పోరాడే ప్రతి పత్రికా ఉద్యోగికి సంఘీభావం తెలుపుతున్నామన్నారు. ఈ తరహా దాడులను ప్రజాస్వామ్యవాదులు తిప్పి కొట్టాలని, ఇటువంటి ఘటనలపై విచారించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. దేశంలోని ప్రతి పౌరుడు స్వేచ్ఛగా ఊహించడానికి, ఆలోచించడానికి, వ్యక్తీకరించడానికి హక్కు కలిగి ఉన్నట్లే, జర్నలిస్టులకు కూడా ప్రశ్నించే హక్కు ఉందని,పత్రికా రంగాన్ని రక్షించుకోవడం, జర్నలిస్టులకు అండగా నిలవడం అనేది ప్రజాస్వామ్య పరిరక్షణలో మన అందరి సమిష్టి బాధ్యత అని,జైభీమ్ రావ్ భారత్ పార్టీ ప్రజల హక్కుల కోసం,పత్రికా స్వేచ్ఛ కోసం,న్యాయ పరిరక్షణ కోసం మా గళం ఎప్పుడూ మార్మోగుతూనే ఉంటుందని తెలిపారు.

## కట్ట మైసమ్మ తల్లి విగ్రహ పునఃప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)–** మున్సిపాలిటీ పరిధిలోని ఎర్రగుంటలో నూతనంగా నిర్మించిన దేవాలయంలో కట్టమైసమ్మ తల్లి విగ్రహ పునఃప్రతిష్ట మహోత్సవం కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ప్రతిష్ట సందర్భంగా పూజారి సర్వదేవభట్ల ఆంజనేయ శర్మతో పాటు ఆరుగురు పూజారులు ప్రత్యేక పూజలు చేశారు. గణపతి పూజ,దీక్ష ధారణ పుణ్య హావచనం, అఖండ దీపారాధన, మైసమ్మ రుద్ర గాయత్రి హెూమం, యంత్ర ప్రతిష్ట, పూర్ణాహుతి పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు తో పాటు రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు సతీమణి విమలాదేవి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని కొత్వాల ప్రారంభించారు. కూనంనేని, కొత్వాల, షాబీర్ పాషా లను నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఎస్కే షాబీర్ పాషా, కమిటీ సభ్యులు ఎర్రగుంట సాంబశివరావు, గంగా కృష్ణ, మండల సత్యనారాయణ,ఆరేపల్లి సత్యనారాయణ,రచ్చ వెంకటేశ్వర్లు , దిడ్డి రాంబాబు, ఎర్రంకి నాగభూషణం, బూర వెంకటేశ్వర్లు, మల్లేష్, ఎల్లుల సత్యం, ఫకీరయ్య, మేక నాగేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు మాలోతు కోటి, నాయక్ బి బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదం దేశానికి పెను ప్రమాదం

### పెరుగుతున్న ఆర్థిక అంతరాలు

### కమ్యూనిజానికి ప్రత్యామ్నాయం లేదు

### సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం



**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)–** పట్టణపరిధిలోని కె.సి.ఆర్. నగర్.పిచ్చయ్య బంజరు సిపిఐ శాఖమహాసభలు శుక్రవారం జరిగాయి. ఈ మహాసభ కి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం పాల్గొని మాట్లాడుతూ ఉగ్రవాదం దేశానికి ప్రమాదమని అది ఏ రూపంలో ఉన్న ఉగ్రవాదాన్ని తుద ముట్టించాల్సిందేన్నారు. ఉగ్రవాదంపై పోరుకు భారత కమ్యూనిస్టు పార్టీ అన్ని విధాలా సహకరిస్తుందని ఆయన స్పష్టం చేశారు. పాక్ ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడమే కాకుండా కవ్వింపు చర్యలకు పాల్పడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన తెలిపారు. భారత కమ్యూనిస్టు పార్టీ భారతదేశంలో ఆవిర్భవించి వంద సంవత్సరాలు అయిందని సుదీర్ఘకాలం అనేక ప్రజా ఉద్యమాలు నిర్మించి ప్రజల మన్ననలు పొందిందని, ప్రజా సమస్యలపై నిత్యం పనిచేస్తున్న సిపిఐని మరింత బలోపేతం చేయడం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు నియోజకవర్గ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే కూనంనేని సహకారంతో కేసీఆర్ నగర్ పిచ్చయ్య బంజర్ ప్రాంతాలను మరింత అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు సిపిఐ పట్టణ కార్యదర్శి అడ్డుసుమిల్లి సాయిబాబు సిపిఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు సిపిఐ జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఉప్పు శెట్టి రాహుల్ ఏఐటీయూసీ అధ్యక్ష కార్యదర్శులు అన్నారపు వెంకటేశ్వర్లు ఇట్టి వెంకట్రావు నిమ్మల రాంబాబు శనగారపు శ్రీనివాసరావు. వైయస్ గిరి భూక్య బిక్కులాల్. ఎస్ కే లాల్ పాషా ఆదినారాయణ ప్రసాద్ చర్ప లక్ష్మి వజ్జా రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. పిచ్చయ్య బంజర శాఖా కార్యదర్శగా చర్ప శ్రీను, సహాయ కార్యదర్శులుగా ఎర్ర బోయిన వెంకటేశ్వర్లు, వజ్జా రాములు, కెసిఆర్ నగర్ శాఖ కార్యదర్శిగా భూక్య శాంతి, సహాయ కార్యదర్శిగా బాలు, మరొక 15 మంది నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.

# ఇస్లామిక్ బోధనలు మానవ విలువలలో ఉగ్రవాదానికి చోటు లేదు

### రాష్ట్ర మైనార్టీ నాయకులు డాక్టర్ నయీమ్ ఖురేషి

### వాక్ఫ్ బోర్డు బహిరంగ సభలకు తాత్కాలిక విరామం తెలిపిన ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు



**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్) –** భారత్ – పాక్ సరిహద్దు ఉద్రిక్త పై ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు ఆందోళన వ్యక్తం చేస్తూ దేశ రక్షణకు అవసరమైన చర్యలకు మద్దతు ఇస్తున్నట్లు తెలుపుతూ ఉగ్రవాదం పౌరుల హత్యలను ఖండిస్తూ ప్రకటన విడుదల చేశారని నయం ఖురేషి పేర్కొన్నారు. అదేవిధంగా వాక్ఫ్ బోర్డు సవరణ చేసిన నల్ల చట్టానికి వ్యతిరేకంగా చేపడుతున్న బహిరంగ సభలను ఈ నెల 16 వరకు ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు బహిరంగ సభలను, కార్యక్రమాలను వాయిదా వేశారని ఇండోర్ ఈవెంట్లు యధావిధిగా కొనసాగుతాయని నయీమ్ ఖురేషి ఒక ప్రకటనలో తెలిపారు.

## భద్రాచలం చెక్పోస్ట్ వద్ద 29.500 కేజీల గంజాయి పట్టివేత..



**భద్రాచలం,సూర్య (మేజర్ న్యూస్)–** ఒరిస్సా మల్కాన్ గిరి జిల్లా నుంచి హైదరాబాద్ కు కారులో గంజాయిని తరలిస్తున్నట్లు అందుకున్న సమాచారం మేరకు భద్రాచలం ఎక్సైజ్ పోలీసులు చెక్పోస్ట్ వద్ద ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో అనుమానం వచ్చినటువంటి కారును నిలిపి లోపల పరిశీలించగా అందులో గంజాయి ఉన్నట్లు గుర్తించారు. గంజాయిని బయటకు తీసి తూకం వేయగా 29.500 కేజీల గంజాయి ఉన్నట్లు భద్రాచలం సిఐ రహీం ఉన్నిసా బేగం తెలిపారు. పట్టుకున్న గంజాయి విలువ రూ. 14 లక్షల 50 వేలు ఉంటుందని అంచనా వేశారు. ఈ కేసులో కడపకు చెందిన సాయి కృష్ణ, పవన్ రెడ్డి, హైదరాబాదుకు చెందిన శ్రీహరి అరెస్టు చేసినట్లు సీఐ తెలిపారు. గంజాయితో పాటు కారును కూడా సీజ్ చేసినట్లు సిఐ పేర్కొన్నారు. గంజాయిని పట్టుకున్న కేసులోఅసిస్టెంట్ కమిషనర్ కరంచంద్ సీఐ రహీం మున్నీసా బేగం సిబ్బంది ఉన్నారు. గంజాయిని పట్టుకున్నటువంటి భద్రాచలం పోలీసులను ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ షానవాజ్ ఖాసీం ఎక్సైజ్ సూపరింటెండెంట్ జానయ్యలు అభినందించారు.

## లైసెన్స్ సర్వేయర్ల శిక్షణకు దరఖాస్తులకు ఆహ్వానం

### జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.




**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)–** తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ (తాలిమ్) నుండి లైసెన్స్ సర్వేయర్ శిక్షణకు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ శుక్రవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఆసక్తి గల అర్హులైన అభ్యర్థులు.. తెలంగాణలోని అన్ని మీ సేవ కేంద్రాలలో లైసెన్స్ సర్వే శిక్షణ కార్యక్రమానికి దరఖాస్తు చేయవచ్చుని... ఎంపికైన అభ్యర్థులకు జిల్లా ప్రధాన కేంద్రాలలోలి మొత్తం 50 పని దినాలు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. అభ్యర్థుల అర్హతలు: ఇంటర్మీడియట్ (గణిత శాస్త్రం ఒక అంశంగా ఉండాలి) కనీసం 60% మార్కులతో ఐటీఐ (డ్రాఫ్ట్స్ మెన్ (సివిల్),డిప్లొమా (సివిల్),బి.టెక్ (సివిల్) లేదా ఇతర సమానమైన అర్హత దరఖాస్తు విధానం: దరఖాస్తు ఫారం, ప్రాస్పెక్టస్ ను ఈనెల 5 నుండి మే 17 వరకు మీ సేవా కేంద్రాల ద్వారా మాత్రమే రూ. 100/– చెల్లించి పొందవచ్చు. దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ ఈనెల 17 గా తెలిపారు. మీ సేవ కేంద్రాల్లో మాత్రమే ఫీజు వివరాలుఓ సి అభ్యర్థులకు రూ.10,వేలు,బీసీ అభ్యర్థులకు రూ.5,వేలు, ఎస్సీ/ ఎస్ టి అభ్యర్థులకు రూ.2,500 లు లైసెన్స్ కలిగిన సర్వేయర్లుగా మారేందుకు ఇదొక సువర్ణ అవకాశమని అర్హత కలిగినటువంటి అభ్యర్థులు, తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మానేజ్మెంట్ నుండి విడుదల అయినటువంటి ఈ నోటిఫికేషన్ ని సద్వినియోగ పరుచుకోవాలని ప్రకటన లో కలెక్టర్ పేర్కొన్నారు.

## వట్టి వాగు ప్రాజెక్టును పరిశీలించిన ఆదివాసి గిరిజన అభ్యుదయ సంఘం జిల్లా అధ్యక్షులు ఆర్కే దొర



కరకగూడెం సూర్య( మేజర్ న్యూస్)- మండల కేంద్రంలోని రేగుళ్ల గ్రామ సమీపాన నిర్మిస్తున్నటువంటి వట్టి వాగు ప్రాజెక్టును గిరిజన అభ్యుదయ సంఘం జిల్లా అధ్యక్షులు గొగ్గలి ఆర్కే దొర సందర్శించారు. ప్రాజెక్టు పనులు నత్తనడకన జరుగుతున్నాయని తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి పనులు వేగవంతం పెంచాలని అధికారులను కోరారు. తర్వాత స్థానిక రైతులతో మాట్లాడుతూ ప్రాజెక్టు పూర్తయితే రాబోయే రోజులలో బీడు బారిన భూములు సస్యశ్యామలం అవుతాయని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన అభ్యుదయ సంఘం మండల అధ్యక్షులు కొమరం శ్రీను, కరకగూడెం మండల ప్రధాన కార్యదర్శి గొగ్గలి కృష్ణ, ఉపాధ్యక్షులు గొగ్గలి సతీష్, స్థానిక రైతులు పాల్గొన్నారు.

## వేసవి శిక్షణా శిబిరంలో యోగాతో పాటు మాల్గుడి కథలు



అశ్వారావుపేట సూర్య, (మేజర్న్యూస్)- అశ్వారావుపేట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకోసం నిర్వహిస్తున్న వేసవి శిక్షణా శిబిరంలో ప్రధానోపాధ్యాయురాలు పి హరిత ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రతిరోజు యోగా తరగతులు నిర్వహించడంతో పాటు మాల్గుడి కథలు వినిపిస్తున్నారు. ఆర్కే నారాయణ రచించిన మాల్గుడి సిరీస్ కథలు అత్యంత సామాజిక స్పృహను కల్గిస్తాయి. దక్షిణ భారత దేశంలోని మాల్గుడి గ్రామం చుట్టూ అల్లుకున్న కథలు అక్కడి సామాజిక జీవన చిత్రాన్ని ప్రతిబింబిస్తాయి. విద్యార్థి జీవితంలో ఈ కథలను వింటే అక్కడి సామాజిక జీవన విధానం మనుషుల భావనలు తెలుస్తాయనే ఉద్దేశ్యంతో ఈ కథలు వినిపించడంవేవి శిబిరంలో షెడ్యూల్ గా రూపొందించారు. ప్రతిరోజు విద్యార్థులకు పబ్లిక్ అడ్రసింగ్ సిస్టమ్ ద్వారా ఈ కథలను వినిపించి అనంతరం విద్యార్థుల మధ్య చర్చపెడుతున్నారు. ప్రతీరోజు యోగా చేయించడంతో పాటు మాల్గుడి కథలు తమకు ఎంతగానో ఉపయోగంగా ఉన్నాయని విద్యార్థులు అంటున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కిషోర్, పుల్లయ్య, వెంకటేశ్వర్లు, పిఇటి రాజు, సిఆర్పి ప్రభాకరాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లికి ఘనంగా పంచామృతాభిషేకము






పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)- మండలపరిధిలోని కేశవాపురం, జగన్నాథపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో దేవాదాయ ధర్మాదాయ శాఖ కమీషనర్ ఆదేశముల మేరకు ఆపరేషన్ సింధూర్ భారత సైనికులు విజయవంతం కావాలని కాంక్షిస్తూ శుక్రవారంను పురస్కరించుకొని అమ్మవారికి పంచామృతములతో వైభవముగా అభిషేకము నిర్వహించారు.ముందుగా మేళతాళాలతో దేవస్థాన అర్చకులు, భక్తులు జన్మస్థలం వద్ద ఉన్న అమ్మవారికి పంచామృతాలు, పసుపు, కుంకుమ, గాజులు, హారతి సమర్పించి అనంతరం దేవాలయంలోని అమ్మవారి మూలవిరాటు పంచామృతాలతో అభిషేకం అనంతరం పంచ హారతులు, నివేదన, నీరాజన మంత్రపుష్పం తదితర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పూజలలో పాల్గొని తీర్థప్రసాదములు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి, పాలకమండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు చీకటి కార్తీక్, అడుసుమిల్లి సాయిబాబా, పెండ్లి రామిరెడ్డి, భూక్యా గిరిప్రసాద్, చెవుగాని పాపారావు, చెరుకూరి శేఖర్ బాబు, శనిగారపు శ్రీనివాసరావు, దుగ్గిరాల సుధాకర్ , సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

**నేడు "శనిత్రయోదశి సందర్భంగా ఆలయంలో శనీశ్వరునికి తైలాభిషేకం"**

'శనిత్రయోదశి' సందర్భంగా నేడు "శనీశ్వరుడిని తైలాభిషేకం" ఉదయం 9.00గంల నుండి నిర్వహించబడును. జన్మ నక్షత్ర, నామ దోషములు ఉన్నవారు శనీశ్వరునికి తైలాభిషేకం చేయడం ద్వారా దోషములు తొలిగిపోయి ఆయురారోగ్య, అష్టైశ్వర్యాలను కలుగచేయును. కావున భక్తులు ఈ పూజలో పాల్గొనగలరు.

## నెలల తరబడి నిలిచిపోతున్న ఉత్తరాలు, పోస్టల్, బ్యాంకింగ్ సేవలు

**పోస్టల్ శాఖపై అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతోనే నిర్లక్ష్యం**

**పోస్ట్ ఆఫీస్, బ్యాంకింగ్ సేవలు సక్రమంగా అందుతున్నాయో తేల్చాలని డిమాండ్**

**తీవ్ర నిర్లక్ష్యం కనబరుస్తున్న పోస్టల్ సిబ్బంది**



కరకగూడెం,సూర్య (మేజర్ న్యూస్)- మండలంలో పోస్టల్ సిబ్బంది తీవ్ర నిర్లక్ష్యం కనబరుస్తున్నారని ఎన్ని బ్రాంచ్లో పోస్ట్ ఆఫీస్ బ్యాంకింగ్ సేవలు సక్రమంగా అందుతున్నాయో సమాధానం చెప్పాలని సిపిఎం పార్టీ మండల కన్వీనర్ కొమరం కాంతారావు డిమాండ్ చేశారు. మండలంలో పోస్టల్ బ్రాంచ్ లపై అధికారులు తనిఖీలు చేయాలని నిత్యం పర్యవేక్షణ లేకపోవడంతో నెలల తరబడి ఉత్తరాలు నిలిచిపోతున్నాయని వారన్నారు. దీనిపై అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు ఈ సందర్భంగా వారు తెలిపారు. సక్రమంగా ఉత్తరాలు అందని ఫలితంగా అనేక సార్లు ఇబ్బందులకు గురవుతున్నారని ఎంతో కోల్పోతున్నారని వారన్నారు. ప్రజలకు సక్రమంగా అందుబాటులో లేని పోస్ట్ సేవలు ఎందుకని వారు ఎద్దేవా చేశారు. ఈ విధమైన పరిస్థితి కొనసాగితే ఉద్యోగాలకు సంబంధించిన ఉత్తరాలు వస్తే ఏమిటని దీనివలన నష్టపోయేది ఎవరని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో ఎన్ని పంచాయితీల్లో సక్రమంగా పోస్టల్ బ్యాంకింగ్ సేవలు అందిస్తున్నారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేసారు. వారు ఆడింది ఆటగా పాడింది పాటగా కొనసాగుతుందని తక్షణమే అధికారులు స్పందించి విచారణ జరిపి మండలంలో కొనసాగుతున్న పోస్టల్ సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని వారన్నారు. అధికారులు స్పందించకపోతే ఆయా గ్రామాల ప్రజలను కూడా పెట్టి ఆందోళన నిర్వహిస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు.

## మల్లాయిగూడెంలో రైతుముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం



అశ్వారావుపేట సూర్య, (మేజర్న్యూస్)- మండలంలోని మల్లాయిగూడెం గ్రామంలో శుక్రవారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ కళాశాల నుంచి డాక్టర్ కోటేశ్వరరావు, డాక్టర్ నీలిమ పాల్గొని ఆరు అంశాలైనటువంటి యూరియా వాడకం తగ్గించడం, నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడడం, రసీదులు భద్రపరచడం, చెట్లను నాటడం, పంట వైవిధ్దీకరణ, నీటిని ఆదా చేయడం మొదలైన అంశాల గురించి రైతులకు అవగాహన కల్పించారు. కాగా పాల్గొన్నారు. కాగా ఎన్జీవో కార్యకర్తలు ప్రదర్శించినటువంటి రకరకాల దేశవాళీ విత్తనాలు, జీవామృతం, ఘనామృతం వంటి సేంద్రియ ఎరువులు, విత్తనాలను మట్టి ముద్దలతో తయారుచేసి పొలంలో చల్లడం వంటి కార్యక్రమాలు ఎక్కువ ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో ఈ ప్రాంతంలో ముఖ్యమైన పంట అయినటువంటి ఆయిల్ ఫామ్లో చేపట్టవలసిన నీరు, ఎరువుల యాజమాన్యం గురించి రైతు సోదరులకు వివరించారు. అలాగే ఇంకుడు గుంతలు తవ్వకం, మునగ సాగు గురించి రైతులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులు పాల్గొన్నారు. దాదాపు 200 మంది రైతులు మహిళలు విద్యార్థులు పాల్గొనగా వాసన్ ఎన్జీవో సంస్థ పాలుపంచుకున్నారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట మండలం ఏడిఏ రవికుమార్, ఏవో శివరాం ప్రసాద్, హెచ్ ఓ వేణుమాధవ్, ఏ ఈ ఓ షాకీరా, సతీష్, రవీందర్, సూరిబాబు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు జరిగితే

**-జీడీపీలో 2శాతం ఖర్చు తగ్గుతుంది,-ఆది నుండి బీజేపీది వన్ నేషన్ వన్ ఎలక్షన్ నినాదమే**
**-కాంగ్రెస్ ఉగ్రవాదులకు వంతపాడుతుంది, -దేశ ప్రజలు లెఫ్ట్ పార్టీలకు మంగళం పాడాయి,**
**- రైట్‌వేలో నడుస్తున్నది ఒక బిజేపి మాత్రమే,-అహింసో ధర్మా అనే సిద్ధాంతం భారతదే ఎదుటివారు హింసకు ప్రేరేపిస్తే**
**యుద్ధం తథ్యం,- మెదక్ పార్లమెంటు సభ్యులు రఘునందన్‌రావు,- ఖమ్మంలో ఒకదేశం-ఒక ఎన్నికపై అవగాహన సదస్సు**






ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్)
దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు జరిగితే దేశ జీడీపీలో 2శాతం మేర ఖర్చు తగ్గుతుందని, తద్వారా దేశ ప్రజల సంక్షేమానికి, ఆకలి తీర్చడానికి అవకాశం దక్కుతుందని మెదక్ పార్లమెంటు సభ్యులు మాధవనేని రఘునందన్‌రావు అన్నారు. ఖమ్మం జిల్లాలోని హెటల్ కోణార్క్‌లో వన్ నేషన్ వన్ ఎలక్షన్ అనే అంశంపై భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో అవగాహన సదస్సు జరిగింది. భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సదస్సుకు రఘునందన్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వన్ నేషన్ వన్ ఎలక్షన్ మీద ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలు హాస్యాస్పదమని, ఒకేసారి ఎన్నికలు జరిగే ప్రభుత్వం కూలిపోతే ఎలా అని కొందరు.. గెలిచిన వారు చనిపోతే ఎలా అని మరికొందరు ప్రశ్నిస్తూ ప్రజలను అయోమయానికి గురిచేస్తున్నారు తప్ప అందులో వాస్తవం ఎంత అనేది ప్రజలు గుర్తించాలని కోరారు. నియంతృత్వ శైలితో వ్యవహరిస్తున్న కాంగ్రెస్ అహింసను ప్రేరేపిస్తూ పబ్బం గడుపుతుందని, లెఫ్ట్ పార్టీలకు దేశ ప్రజలు ఇప్పటికే మంగళం పాడారని, తెలంగాణ వ్యాప్తంగా ఒక సీటుకి పరిమితం చేసి కమ్యూనిస్టులను లెఫ్ట్ చేశారని ఎద్దేవా చేశారు. ఇక రైట్‌వేలో ముందుకు పోతున్నది ఒక భారతీయ జనతా పార్టీ మాత్రమేనని, రాబోయే రోజుల్లో తెలంగాణ వ్యాప్తంగా బిజెపి జెండా రెపరెపలాడటం ఖాయమని జోస్యం చెప్పారు. ఇక మొన్న జరిగిన ఆపరేషన్ సిందూర్‌తో పాటు భారత ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్నామని ప్రగల్భాలు పలికే రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలోని మదర్సాల్లో తలదాచుకున్న పాక్ మద్దతుదారులను, పాకిస్తాన్, బంగ్లాదేశ్ దేశాల నుండి అక్రమంగా తెలంగాణలో నివసిస్తున్న వారిని రాష్ట్ర పొలిమేరలు దాటించిన పుడు మాత్రమే దేశానికి మద్దతు ఇచ్చినవారవుతారని పేర్కొన్నారు. దేశంలో ఉగ్రవాదం పెల్లుబుకుతోందని, అహింసో పరమో ధర్మ అనే నినాదాన్ని ఒంటపట్టించుకున్న దేశ ప్రభుత్వం పొరుగు దేశాలు హింసకు ప్రేరేపిస్తే చూస్తూ ఊర్కోబోవని, మొన్న జరిగిన ఆపరేషన్ సిందూర్ అందుకు నిదర్శనమన్నారు. పహల్గాంలో పురుషుల బట్టలు తొలగించి నిర్ధారించుకొని మరీ మారణ హెూమాన్ని సృష్టించిన ఉగ్రవాదులు, మహిళల సిందూరాన్ని తుడిచామని సంతోషించారని, దానికి ప్రతీకారంగా ఇద్దరు మహిళా అధికారుల నేతృత్వంలో ఆపరేషన్ సిందూర్‌ను ద్వారా 9 ఉగ్రవాద స్థావరాలపై తిరుగుబావుట ఎగురవేసి దేశ సత్తా చాటిన ఆర్మీకి అభినందనలు తెలిపారు. మీడియా సమావేశంలో నాయకులు దేవకి వాసుదేవరావు, సన్నే ఉదయ ప్రతాప్, దొంగల సత్యనారాయణ, పుల్లారావు యాదవ్, తక్కెళ్ళపల్లి నరేందర్ రావు, డాక్టర్ శీలం పాపారావు, డాక్టర్ గోంగూర వెంకటేశ్వరావు, నున్న రవికుమార్, పెరుమాళ్ళపల్లి విజయరాజు, మందా సరస్వతి పాల్గొన్నారు

# హైవే పైకి వచ్చేటప్పుడు తీసుకునే జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన



కూసుమంచి సూర్య మేజర్ న్యూస్..
మండలంలోని నాయకన్ గూడెం గ్రామంలో నేషనల్ హైవే పైకి వచ్చే ప్రయాణికులు, రోడ్డు దాటుతున్న ప్రజలు ప్రమాదాల పట్ల అవగాహన కల్గి ఉండాలని కూసుమంచి శిక్షణ ఎస్ఐ దివ్య ప్రజలకు సూచించారు. శుక్రవారం నాయకన్ గూడెం రైతు వేదిక వద్ద రైతులతో అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ట్రైనింగ్ ఎస్సై దివ్య మాట్లాడుతూ నేషనల్ హైవే లో వాహనాలు వేగంగా వెళ్తుంటాయని, ప్రజలు తొందరపడి హైవే దాటేందుకు ప్రయత్నం చేయొద్దన్నారు. అలాగే హైవే పైకి గేదెలు, ఆవులు, జీవాలు ఎక్కువ వస్తుంటాయని, ముఖ్యంగా గేదెలు రోడ్డు పైకి రావడం, నల్లగా ఉండటంతో రాత్రి వెళ్ళల్లో కనిపించకుండా ఉండటం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. అందువల్ల గేదెలకు రేడియం స్టిక్కర్ లను అతికించాలని, కొమ్ములకు రేడియం స్టిక్కర్ లను అతికించాలని, లేదంటే కలర్స్ వేయాలని సూచించారు. గేదెలు, ఆవులు రోడ్డు పైకి రాకుండా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు మేనేజర్ బాలసుబ్రమణ్యం, రూట్ మేనేజర్ కొండలరావు, కార్తిక్, సతీష్ యాదవ్, వేణు, సురేష్ ,మధు రహదారి భద్రత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# సంక్రాంతి మధుసూదన్ రావు సంస్మరణ సభను జయప్రదం చేయండి

**- సిపిఎం వైరా మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు పార్టీ శ్రేణులకు పిలుపు:**



వైరాసూర్యమేజర్ న్యూస్:-
వైరా మండలం లింగన్నపాలెం గ్రామ శాఖ ఆధ్వర్యంలో సంక్రాంతి మధుసూదన్ రావు గారి సంతాప సభ సమావేశం గ్రామ శాఖ కార్యదర్శి బాణాల కృష్ణమాచారి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సిపిఎం వైరా మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ ఈనెల 11వ తేదీ ఆదివారం ఉదయం తొమ్మిది గంటలకు లాలాపురం గ్రామంలో కామ్రేడ్ సంక్రాంతి మధుసూదన్ రావు గారి సంస్మరణ సభకు పార్టీ సభ్యులు కార్యకర్తలు సానుభూతిపరులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సంక్రాంతి మధుసూదన రావు గారు కొనిజర్ల మండలం, మరియు వైరా ప్రాంతంలో పార్టీ నిర్మాణంలో ప్రముఖ పాత్ర వహించిన మహా నాయకుడు అని అన్నారు. ఉద్యమ ప్రస్థానంలో అనేక ఆటంకాలు, కష్ట నష్టాలు ఎదురైనా వాటిని సమర్థంగా ఎదుర్కొని పార్టీని ఉన్నత స్థాయికి నిలిపిన ధీరోదాత్తుడని ఆయన కొనియాడారు. పీడిత తాడిత ప్రజల సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలు నిర్వహించిన నాయకుడు సంక్రాంతి మధుసూదన్ రావు అని అన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ జానీ మియా, షేక్ వుద్దండు సాహెబ్, దూదిపాల ప్రసాద్ తోటకూర కృష్ణయ్య ,భద్రయ్య, ధర్మాచారి రామకృష్ణ దాసు భద్రయ్య వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# వైరాలోని ప్రముఖ ప్రైవేట్ హాస్పటల్ కు షోకాజ్ నోటీస్?



తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-
ఈనెల 5వ తారీఖున ప్రముఖ తెలుగు దినపత్రిక "నేటి దినపత్రిక సూర్య" లో "కాసుల కోసం కాన్పుల వ్యాపారం" అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి జిల్లా డిప్యూటీ డి ఎం హెచ్ ఓ తనిఖీలు నిర్వహించి శుక్రవారం షోకాజ్ నోటీసులు అందినట్లు విశ్వసనీయ సమాచారం. వైరా మండల కేంద్రంలోని పేరుగాంచిన ఓ ప్రముఖ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో నిబంధనలకు వ్యతిరేకంగా పరిమితికి మించి సిజేరియన్లు చేస్తున్నారని కథనం ప్రచురితమవడంతో స్పందించిన అధికారులు తనిఖీ చేయగా సాధారణ ప్రసవాల కంటే సిజేరియన్లకు ప్రాముఖ్యత కల్పించడం,అగ్ని ప్రమాద నిరోధక చర్యలు,ధరల పట్టిక,ఆన్లైన్ నమోదు ప్రక్రియకు సంబంధించిన అంశాలపై షోకాజ్ అందినట్లు సమాచారం.

# పత్రికా విలేఖరి తల్లీ మాతృమూర్తికి జర్నలిస్టులు నివాళులు....



కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...
మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ బోనగిరి లక్ష్మీనరసింహారావు మాతృమూర్తి వెంకటవీరమ్మ మరణించగా వారి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ తోటి మండల విలేకరులు పెంద్ర అంజయ్య,రామ్ బ్రహ్మం, గోవిందరెడ్డి, వేముల జనార్దన్ రావు, వెంకయ్య,ఇరుగు శ్రీను, కొండా శ్రీనివాసరావు,నాగార్జున జిల్లేపల్లి శ్రీను,కొలికపొంగు సతీష్,గరిడె. నాగేశ్వరావు,ఘన నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపి వారిని ఓదార్చి, మనోధైర్యాన్ని కల్పించారు.

# పత్రికా స్వేచ్ఛ పై దాడులు దారుణం

**-టీయూడబ్ల్యుజె (ఐజెయు) జిల్లా సహాయ కార్యదర్శి పోలంపల్లి**



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్
పత్రికా స్వేచ్ఛ పై దాడులు చేయటం దారుణమని టీయూడబ్ల్యుజె (ఐజెయు) జిల్లా సహాయ కార్యదర్శి పోలంపల్లి నాగేశ్వరరావు పేర్కొన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...సాక్షి ఎడిటర్ ధనుంజన్రెడ్డి ఇంటి పై పోలీసులు దౌర్జన్యంగా ప్రవేశించి గంటల తరబడి ఇబ్బందులకు గురి చేయటాన్ని తీవ్రంగా ఖండించారు.ప్రభుత్వం కు ప్రజల కు మధ్య వారధిలా పని చేస్తున్న మీడియా పై దాడులకు పురిగొల్పటం సిగ్గుచేటు అన్నారు. ఎడిటర్ అనే గౌరవం లేకుండా నిబంధనలకు విరుద్ధంగా పోలీసులు వ్యవహరించిన తీరు ఆక్షేపణీయం అన్నారు. ప్రశ్నించే గొంతుకలను నొక్కాలని చూస్తే తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు.ఎడిటర్ ధనుంజన్రెడ్డి పై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేసామని హెచ్చరించారు.ఏపీ ప్రభుత్వం తీరు మారాలని సూచించారు. ఈ విలేకరుల సమావేశంలో జర్నలిస్టులు.ఎస్. నరసింహారావు, గంజికుంట్ల.వెంకన్న, గొలుసు ఆంజనేయులు,ఉపేందర్, పెంటమళ్ల.కోటయ్య, వడ్లమూడి వెంకటేశ్వర్లు, తేజవతు రాంబాబు, అరుణ్ కుమార్,నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన జర్నలిస్టులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

**-ఈ నెల చివరిలోగా ప్రెస్ అకాడెమీ భవనం ప్రారంభిస్తాం**

**- రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**హైదరాబాద్: సూర్య మేజర్ న్యూస్..**

అర్హులైన జర్నలిస్టులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రకటించారు. గ్రామీణ ప్రాంతాలలో నిరుపేదలైన జర్నలిస్టులకు అలాగే వృత్తి నిర్వహణలో చనిపోయిన జర్నలిస్టుల కుటుంబాలకు అత్యంత ప్రాధాన్యతనిస్తామని తెలిపారు.

వృత్తి నిర్వహణలో చనిపోయిన జర్నలిస్టుల కుటుంబాలకు నెలసరి పెన్షన్, తీవ్ర అనారోగ్యం, ప్రమాదాలకు గురై వృత్తి నిర్వహించలేని స్థితిలో ఉన్న జర్నలిస్టులకు నాంపల్లి లోని ప్రెస్ అకాడమీ కార్యాలయంలో శుక్రవారం చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ.... మండల, నియోజకవర్గ స్థాయిలో పని చేస్తున్న జర్నలిస్టులను ఆదుకోవడానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. మంచిని మంచిగా, నిజాన్ని నిర్భయంగా సమాజనికి తెలియజేసే దాంట్లో ఎంతో మంది జర్నలిస్టులు ఆణిముత్యాలుగా పనిచేస్తున్నారని ప్రశంసించారు. జర్నలిస్టు వృత్తిని నమ్ముకుని తన జీవితం మొత్తం ఆ వృత్తికే అంకితం అయినవాళ్ళు ఎంతోమంది ఉన్నారని అన్నారు. ఆనాటి ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన ప్రెస్ అకాడమీ భవనాన్ని చిన్న చిన్న మరమత్తులు పూర్తి చేసుకుని ఈ నెల చివరిలోగా ప్రారంభిస్తామని తెలిపారు.విడతల వారీగా రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ.42.00 కోట్లను ఫిక్సడ్ డిపాజిట్ చేసి, దానిపై వచ్చే వడ్డీని జర్నలిస్టుల సంక్షేమం కోసం అకాడమి ఖర్చు పెడుతుందని. జర్నలిస్టుల సంక్షేమానికి ఫిక్స్డ్ డిపాజిట్ పై వచ్చిన వడ్డీ ఆధారంగా ఇప్పటివరకు రూ.22 కోట్లు ఖర్చు చేయడం జరిగిందన్నారు. మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు చెందిన 597 మందికి రూ.1,00,000/-తో పాటు అయిదు సంవత్సరాల వరకు, నెలకు రూ.3000/- ల చొప్పున పెన్షన్, వారి పిల్లలకు ట్యూషన్ ఫీజుల క్రింద 1 నుండి 10వ తరగతి వరకు





చదివే పిల్లలకు నెలకు 1,000/-ల చొప్పున గరిష్టంగా ఇద్దరికి అందించడం జరుగుతుంది. ఇప్పటి వరకు ఈ ఖాతాలో మొత్తం రూ.8,98,39,000/-లు ఆర్థిక సహాయం అందించండం జరిగిందన్నారు.ఖమ్మం పార్లమెంట్ సభ్యులు శ్రీ రామసహాయం రఘురామ రెడ్డి మాట్లాడుతూ....

ఈ సమాజంలో జర్నలిస్టు వృత్తి అత్యంత కీలకమైన దని తమ ప్రాణాలను లెక్క చేయకుండా సమాచారాన్ని ప్రజలకు అందిస్తున్నారని గడిచిన రెండు రోజులుగా రెండు దేశాల మధ్య ఏం జరుగుతుందో అన్న ఆతృతతో ఎదురుచూస్తున్న ప్రజలకు తమ ప్రాణాలను లెక్క చేయకుండా సమాచారాన్ని ప్రజలకు చేరవేస్తున్నారని కొనియాడారు. ప్రెస్ అకాడమీ ఛైర్మన్ శ్రీ కె. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని జర్నలిస్టుల సంక్షేమానికి నిధులను పెంచాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ శ్రీ వినయ్ కృష్ణా రెడ్డి పాల్గొన్నారు.

# శ్రీవెంకటేశ్వర స్వామి అభివృద్ధికి వితరణ..

**-రూ.2లక్షల వ్యయంతో దేవాలయం అభివృద్ధికి సాయం**

**-నాగేంద్ర స్వామి పుట్ట వద్ద అభివృద్ధి పనులకు శంకుస్థాపన..**

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**



చిన్న తిరుపతిగా పేరుగాంచిన జీళ్ళచెరువు శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయం అభివృద్ధికి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కూసుమంచి మండలం మునిగేపల్లి గ్రామానికి చెందిన రామా శ్రీనివాస్, వారి స్నేహితులు ప్రముఖ వ్యాపారవేత్తలు నాగండ్ల వెంకటేశ్వరరావు, బైరిశెట్టి రమేష్ కలిసి రూ. 2లక్షలను వితరణ చేశారు. దేవాలయ చైర్మన్ అంబాల వెంకటలక్ష్మి- లక్ష్మినారాయణ, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు రామా శ్రీను ను కలిసి శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయం అభివృద్ధికి సహాకరించాలని కోరగా, వెంటనే స్పందించిన రామా శ్రీను, వారి మిత్రులు దేవాలయం అభివృద్ధికి సహాకరిస్తామని హామినిచ్చారు. ఈ మేరకు రెండు రోజుల క్రితం దేవాలయంకు వచ్చిన రామా శ్రీనివాస్, వారి స్నేహితులు ఆలయం పరిధిలోని నాగేంద్ర స్వామి పుట్ట వద్ద అభివృద్ధి పనులు చేస్తామని హామినిచ్చారు. ఈ మేరకు శుక్రవారం దేవాలయం అవరణంలోని నాగేంద్ర స్వామి పుట్ట వద్ద స్లాబ్ నిర్మాణానికి, సమీప ప్రాంతం అభివృద్ధి పనులకు రామా శ్రీనివాస్, వారి స్నేహితులు నాగండ్ల వెంకటేశ్వర్లు, బైరిశెట్టి రమేష్ శంకుస్థాపన చేశారు. ముందుగా శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయంలో పూజలు చేయగా, చైర్మన్ భర్త లక్ష్మినారాయణ, దేవాలయం జూనియర్ అసిస్టెంట్ మురళీ వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రామా శ్రీనివాస్ మాట్లాడుతూ మా చిన్ననాటి నుంచి జీళ్ళచెరువు వెంకటేశ్వరస్వామి దేవాలయంను దర్శనం చేస్తూ, ఆ దేవుని పేరుతో ఎదిగామని తెలిపారు. దేవాలయ అభివృద్ధికి తన వంతుగా నా స్నేహితులతో కలిసి సహాయం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్ లో కూడా దేవాలయం అభివృద్ధికి సహాకరిస్తామని హామినిచ్చారు. దేవాలయ చైర్మన్ అంబాల వెంకటలక్ష్మి-లక్ష్మినారాయణ మాట్లాడుతూ దేవాలయం అభివృద్ధికి సహాకరిస్తున్న రామా శ్రీనివాస్ కి, వారి స్నేహితులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండ్ర అంజయ్య, కొండా శ్రీనివాస్ రావు, ఆలయ డైరెక్టర్ బాలబోయిన శ్రీనివాస్, గ్రామస్థులు వేముల యాదగిరి, చిన్నపొంగు శ్రీను, అర్చకులు రాధాకృష్ణ చార్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాయల మృతిపై పువ్వాడ హాట్ కామెంట్

**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-**




రాజకీయ అనుభవశాలి, రైతుల పక్షపాతి రాయల వెంకట శేషగిరి అనారోగ్యంతో మాత్రమే మరణించలేదని, ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక ఒత్తిడి లకు గురిచేయటమే కాకుండా రాజకీయంగా కక్ష సాధింపు చర్యలకు పూనుకోవటం వలన మానసికంగా మనోవేదనకు గురై మరణించాడని పువ్వాడ హాట్ కామెంట్ చేశాడు. శుక్రవారం రాయల విగ్రహావిష్కరణలో సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ రాయల వెంకట శేషగిరిరావుది డీసీఎంఎస్ చైర్మన్ స్థాయి కాదని శాసనసభ్యుడు స్థానమని, జిల్లాకు చెందిన కొంతమంది నాయకులు కావాలనే రాజకీయంగా రాయల శేషగిరి ని ఎదగకుండా అడ్డుకున్న ఎన్నడు నిరుత్సాహపడకుండా రైతుల పక్షాన పోరాడి ఈ ప్రాంత ప్రజలకు అండగా నిలిచాడని పువ్వాడ గుర్తు చేశాడు.

# నూతన వధువరులను ఆశ్వీరదించిన

**-మంత్రి క్యాంపు కార్యాలయం ఇన్చార్జి దయాకర్ రెడ్డి**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



రాష్ట్ర రెవిన్యూ,గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జీ తుంబూరు దయాకర్రెడ్డి శుక్రవారం మండలంలో పర్యటించారు. నేలకొండపల్లి సోసైటీ చైర్మన్ కోటి సైదారెడ్డి కూతురు శివరంజని వివాహం సందర్భంగా కోనాయిగూడెంలోని నివాసం కు వెళ్లి అశ్వీరదించారు. అనంతరం చెన్నారం లో జరిగిన వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధువరులను ఆశ్వీరదించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు,మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజిని, జిల్లా నాయకులు కోడాలి గోవిందరావు, బచ్చలకూరి నాగరాజు, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# భారత్ బంద్‌ను విజయవంతం చేయండి

**-సీటు జిల్లా నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



ఈ నెల 20 న జరిగే భారత్ బంద్ ను విజయవంతం చేయాలని సీటు జిల్లా నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు కోరారు. మండలంలోని రాజేశ్వరపురం వద్ద నున్న మధుకాన్ షుగర్ ఫ్యాక్టరీ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ కోటయ్య కు శుక్రవారం సమ్మె నోటీసు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కార్మికులు అనేక పోరాటలతో సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్రం రద్దు చేసిందని అన్నారు. కేవలం నాలుగు చట్టాలను అమలు చేసేందుకు కేంద్రం ప్రయత్నిస్తుందని అన్నారు. కార్మిక హక్కులను కాపాడేందుకు ఈనెల 20 న కార్మిక సంఘాల ఆధ్వర్యంలో చేపట్టనున్న భారత్ బంద్కు సహకరించాలని కోరారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రవేటీకరణ ఆపాలని డిమాండ్ చేశారు. నిత్యవసర వస్తువుల ధరలు పెరుగుదలను నియంత్రించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రచ్చా నరసింహారావు,రాసాల నవీన్,వాశంశెట్టి నరసయ్య పాల్గొన్నారు.